సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 272 పేజీలు: 8 గురువారం 13 -2-2025 వెల: 5/రూ -

**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606



# కలిసికట్టుగా ఈ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేద్దాం

**ప్రజలను మోసం చేసిన బాబుపై 420 కేసు పెట్టకూడదా?**

**పార్టీ నేతలతో భేటీలో మాజీ సీఎం వైఎస్ జగన్ ధ్వజం**

**ముసలమ్మ కూడా బటన్ నొక్కుతుందన్న బాబు**

**ఇప్పుడు ఎలా నొక్కాలో చెవిలో చెప్పమంటున్నారు**

**ఈ రోజు టీడీపీ కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లోకి వెళ్లగలరా?**

**ప్రజలు ప్రశ్నించడం మొదలు పెట్టారు.. కాలర్ పట్టుకుని నిలదీసే రోజు వస్తుంది**

అమరావతి: 'ఎన్నికల ప్రచారంలో.. ముసులమ్మ కూడా బటన్ నొక్కుతుంది అని చంద్రుబాబు చెప్పారు. మరి ఇప్పుడు ప్రతి గ్రామంలోనూ, ప్రతి వ్యక్తీ ఎందుకు బటన్ నొక్కలేదని చంద్రబాబును అడుగుతున్నారు. చంద్రబాబు ఇప్పుడు బటన్ ఎలా నొక్కాలో తన చెవిలో చెప్పమంటున్నారు. మొహమాటం లేకుండా నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. మరి ఈ వ్యక్తి చీటర్ కాదా?.. ప్రజలను మోసం చేసిన వ్యక్తిపై 420 కేసు పెట్టకూడదా..?' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. 'మీరూ, మేమూ.. మనందరం కలిసికట్టుగా నిలబడి ఈ అరాచక ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపే పరిస్థితిలోకి తీసుకెళదాం..'

- మిగతా 2వ పేజీలో

# అప్పటివరకు ఎన్నికలు జరిగే అవకాశం లేనట్టే

**మరో విడత కులగణన సర్వే నిర్వహణకు సర్కారు నిర్ణయం**

**బీసీలకు 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటన**



**అసెంబ్లీలో, పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదానికి సమయం పట్టే చాన్స్**

**మే లేదా జూన్‌లో ఒకేసారి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించవచ్చనే అంచనా**

**సీఎం రేవంత్ ఆధ్వర్యంలో 'స్థానిక' ఎన్నికలపై చర్చ**

**తమిళనాడు తరహాలో తెలంగాణలోనూ రిజర్వేషన్లు పెంచేలా కేంద్రాన్ని కోరాలని నిర్ణయం!**

హైదరాబాద్: రాష్ట్రంలో 'స్థానిక' ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడం లేదు. వారంలో ఎన్నికల షెడ్యూల్ వచ్చేస్తుందని, బీసీ రిజర్వేషన్లు ఖరారు కావడమే తరువాయి అన్నంతగా నెలకొన్న ఉత్కంఠ ఒక్కసారిగా చల్లారిపోయింది. రాష్ట్రంలో మరో విడత కులగణన సర్వే నిర్వహణకు సర్కారు నిర్ణయించడం, బీసీలకు 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని భావించడమే దీనికి కారణం.



## కోళ్ల బర్డ్‌ఫ్లూపై అధికారుల అలర్టు

**చికెన్ తక్కువగా తినాలని సూచనలు**

**ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే వాహనాల తనిఖీలు**



## రాజ్యసభకు కమల్ హాసన్?

చెన్నై: సీనియర్ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారనే చర్చ తమిళనాట జోరుగా నడుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటించిన ఆయన.. డీఎంకే అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు.





# ముస్లింలకు చంద్రబాబు మరో రంజాన్ కానుక

అమరావతి అస్త్రం ప్రతినిధి: ఏపీ లో కూటమి ప్రభుత్వం 24 గంటల వ్యవధిలో ముస్లింలకు రెండో శుభవార్త చెప్పింది. మంగళవారం సచివాలయంలో జరిగిన కార్యదర్శులు, విభాగాధిపతుల సమావేశంలో సీఎం చంద్రబాబు అధికారుల సమక్షంలోనే ముస్లింలకు సంబంధించి ఓ కీలక ప్రకటన చేయగా బుధవారం ప్రభుత్వం మరో విషయంలో ముస్లిం ఉద్యోగులకు ఊరట కలిగించేలా మరో ఉత్తర్వు జారీ చేసింది. దీంతో త్వరలో ప్రారంభమయ్యే రంజాన్ మాసం కంటే ముందే ముస్లింలకు గుడ్ న్యూస్ లభించినట్లయింది. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ముస్లింలకు రంజాన్ తోఫా పథకం అమలు చేసింది. దీని ద్వారా రంజాన్ మాసంలో పేద ముస్లింలకు అవసరమైన నిత్యావసర వస్తువులు అందించే వారు. ఈ పథకాన్ని అప్పట్లో ఐదేళ్ల పాటు విజయవంతంగా అమలు చేసినా ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పక్కనబెట్టేసింది. ఇప్పుడు దాన్ని పునరుద్ధరించాలని చంద్రబాబు నిన్న కార్యదర్శుల సమావేశంలో అధికారుల్ని ఆదేశించారు. దీనికి కొనసాగింపుగా ఇవాళ రంజాన్ మాసానికి సంబంధించి ప్రభుత్వం మరో ఉత్తర్వు జారీ చేసింది.

## కలిసి నడుద్దాం..
# కలిమి సాధిద్దాం

**భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ నిర్ణయం**

**పారిస్ నుంచి మాసే సిటీకి వెళ్తూ విమానంలో ద్వైపాక్షిక చర్చలు**





# మహా కుంభ్‌కి 2 కోట్ల మంది

**ప్రశాంతంగా ముగిసిన మాఘి పూర్ణిమ స్నానాలు**

పయాగ్‌రాజ్: మహా కుంభ మేళాలో మాఘి పూర్ణిమను పురస్కరించుకుని బుధవారం సాయంత్రం 6 గంటల సమయానికి సుమారు 2 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం తెలిపింది. జనవరి 29వ తేదీన పుణ్య స్నానాల సమయంలో చోటుచేసుకున్న విషాదం నేపథ్యంలో ఈసారి ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేశామని తెలిపింది. సీఎం యోగి ఆదిత్యనాథ్ ఉదయం 4 గంటల నుంచే లక్నోలోని తన నివాసంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారని వివరించింది.

## ఉచితాలపై సుప్రీం కోర్టు
# సీరియస్ వ్యాఖ్యలు

**కష్టపడకుండానే డబ్బులు వస్తే..పనిచేస్తారా**

**రాజకీయ పార్టీల ఉచిత హామీలపై సుప్రీం వ్యాఖ్యలు**

**దీంతో పని చేయడానికి ఇష్టపడట్లేదు**

**మహారాష్ట్రలో ఎన్నికలముందు పథకాలతో**

**రైతులకు కూలీలు దొరకడంలేదు**

**నిరాశ్రయులను ప్రధాన స్రవంతిలోకి తేవాలి**

**దేశాభివృద్ధికి వారూ తోడ్పడేలా చేయాలి**

**సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ: ఉచితాలపై సుప్రీం కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎన్నికల సమయంలో ఉచితాలను ప్రకటించడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది.

2లో



## ముస్లింలకు చంద్రబాబు మరో రంజాన్ కానుక



రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వ ఆఫీసుల నుంచి ఓ గంట ముందుగానే ఇంటికి వెళ్లేందుకు అనుమతి ఇస్తూ ఇవాళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెల 2 నుంచి 30వరకూ రంజాన్ మాసం మొత్తం ఇలా అన్ని ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు గంట ముందు ఇళ్లకు వెళ్లేందుకు అవకాశం కల్పించింది. ఇందులో టీచర్లు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇలా అందరికీ వెసులుబాటు ఇచ్చారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల విరమణ సందర్భంగా ఈ వెసులుబాటు ఇచ్చారు.

## రాజ్యసభకు కమల్ హాసన్?

ఆ ఎన్నికల్లో మొత్తం 39 సీట్లను కూటమి కైవసరం చేసుకుంది. దీంతో ఆయన్ను పెద్దల సభకు నామినేట్ చేయాలని డీఎంకే భావిస్తోందన్నది ఆ ప్రచార సారాంశం. ఈ ఏడాది జూన్‌లో రాజ్యసభ నుంచి ఆరు సీట్లు ఖాళీ కానున్నాయి. అయితే ఎన్నికల్లో మద్దతు ప్రకటించిన కమల్‌ను రాజ్యసభకు పంపే యోచనలో డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ ఉన్నారట. తాజాగా.. బుధవారం తమిళనాడు మంత్రి పీకే శేఖర్‌బాబు కమల్ హాసన్ నివాసానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. మరోవైపు కమల్ పార్టీ మక్కల్ నీది మయ్యమ్ ప్రతినిధి మురళి అప్పాస్.. తమ పార్టీకి ఓ రాజ్యసభ సీటు దక్కబోతుందనే విషయాన్ని ధృవీకరించారు. అయితే అది ఎవరనేది పార్టీ అధ్యక్షుడు కమల్ హాసనే నిర్ణయిస్తారని తెలిపారాయన. శేఖర్‌బాబుతో కమల్ జరిపిన చర్చల సారాంశాన్ని ఆయన మీడియాకు వివరించేందుకు నిరాకరించారు. 2018, ఫిబ్రవరి 21వ తేదీన కమల్ హాసన్ ఎన్‌ఎంఎం పార్టీని మధురైలో స్థాపించారు. అప్పటి నుంచి ఏ ఎన్నికల్లోనూ ఆ పార్టీ ప్రభావం చూపెట్టలేకపోయింది. 2019 సార్వత్రిక ఆయన పార్టీ పోటీ చేసినప్పటికీ. ఆశించిన ఫలితం సాధించలేకపోయింది. అయితే.. ఓటు షేర్ మాత్రం 3.72 శాతం దక్కించుకుంది. మరీ ముఖ్యంగా చెన్నై, కోయంబత్తూరు, మధురైలో భారీగా ఓట్లు పడ్డాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఆ పార్టీ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేసినా.. ఒక్క సీటు గెలవలేకపోయింది. కోయంబత్తూరులో పోటీ చేసిన కమల్.. బీజేపీ అభ్యర్థి వనతిశ్రీనివాసన్ చేతిలో 1,728 ఓట్ల మెజారిటీలోఓటమి పాలయ్యారు. 2022 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసినా.. 140 స్థానాలకు ఒక్కటి కూడా గెలవలేకపోయింది.

## ఉచితాలపై సుప్రీం కోర్టు సీరియస్ వ్యాఖ్యలు

రాజకీయ పార్టీలు ప్రజలను పరాన్న జీవులుగా మార్చేస్తున్నాయని మండిపడింది. పట్టణాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన ఓ పిటిషన్‌ను జస్టిస్ గవాయ్, జస్టిస్ ఆగష్టీన్ జార్జ్ మసీహ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఉచితాలపై వ్యాఖ్యానించింది. ఉచితంగా రేషన్, ఉచితంగా నగదు అందుతున్నందున ప్రజలు పని చేయడానికి ఇష్టపడం లేదని వ్యాఖ్యానించింది. ఉచితాలతో ఏ పని చేయకుండా ప్రజలు ఆహారం, డబ్బు సంపాదిస్తున్నారని పేర్కొంది.

### కలిసి నడుద్దాం..

## కలిమి సాధిద్దాం

పారిస్: వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులతోపాటు కీలక రంగాల్లో భారత్, ఫ్రాన్స్ మధ్య సంబంధ బాంధవ్యాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్ నిర్ణయించుకున్నారు. ఇండో%-%పసిఫిక్ ప్రాంతంతోపాటు అంతర్జాతీయ వేదికలపై ఇరు దేశాల నడుమ పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవాలని నిర్ణయానికొచ్చారు. ఇరుదేశాలు కలిసికట్టుగా ముందుకు సాగుతూ బలీయమైన శక్తులుగా ఎదగాలన్నదే తమ ఆశయమని పేర్కొన్నారు. ప్రజా బాహుళ్యానికి సామాజికంగా, ఆర్థికంగా లబ్ధి చేకూర్చడానికి, పర్యావరణ పరిరక్షణకు కృత్రిమ మేధ(ఏఐ)ను సవ్యదిశలో ఉపయోగించుకొనేలా చర్యలు తీసుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామని ఇద్దరు నేతలు ఉద్ఘాటించారు. నరేంద్ర మోదీ, ఇమ్మానుయేల్ మాక్రాన్ బుధవారం సమావేశమయ్యారు. ఇరువురు నేతలు ఫ్రాన్స్ రాజధాని పారిస్ నుంచి మాసే నగరానికి విమానంలో వెళ్తూ చర్చల్లో పాల్గొన్నారు. భారత్, ఫ్రాన్స్ మధ్య సుదృఢమైన సంబంధాలే లక్ష్యంగా విస్తృత స్థాయిలో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. ద్వైపాక్షిక అంశాలతోపాటు కీలక ప్రాంతీయ, అంతర్జాతీయ వ్యవహారాలు సైతం ఈ చర్చల్లో ప్రస్తావనకు వచ్చాయి. ఈ ఏడాది ద్వైపాక్షిక సహకారం విషయంలో డిజిటల్ హెల్త్, యాంటీ%-%మైక్రోబియల్ రెసిస్టెన్స్, రెండు దేశాల మధ్య ఆరోగ్య నిపుణుల మార్పిడిని ప్రాధాన్య అంశాలుగా గుర్తించారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తక్షణమే సంస్కరణలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని మోదీ, మాక్రాన్ తేల్చి చెప్పారు. ఈ అంశంతోపాటు అంతర్జాతీయ వ్యవహారాలపై పరస్పరం సమన్వయంతో పని చేయాలని అంగీకారానికి వచ్చారు. భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలన్న డిమాండ్‌కు గట్టిగా మద్దతు ఇస్తున్నామని మాక్రాన్ ఈ సందర్భంగా స్పష్టంచేశారు.

# కలసికట్టుగా ఈ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేద్దాం



(మొదటి పేజీ తరువాయి)

అని పార్టీ నేతలకు, శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు, మేయర్, ఇతర స్థానిక సంస్థల ప్రజా ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతో జగన్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు.. నెలకొన్న పరిస్థితులపై చర్చించారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో వైఎస్ జగన్ ఏమన్నారంటే..2019%-%2024 మధ్య జగన్ 1.0 ప్రభుత్వం నడిచింది. చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా, చరిత్రను మార్చిన పాలన వైఎస్సార్‌సీపీ హయాంలోనే జరిగింది. మన ప్రభుత్వం రాకమునుపు మేనిఫెస్టో అంటే.. చక్కటి అబద్ధాలను రంగు రంగుల కాగితాల్లో ముద్రించి ఎన్నికల్లో పంచడం..! ఎన్నికలు అయినపోయిన తర్వాత ఆ మేనిఫెస్టోను చెత్తబుట్టులో వేయడం..! అలాంటి పరిస్థితుల నుంచి పాలనలో తులసి మొక్కలా వ్యవస్థను మార్చిన పాలన కేవలం వైఎస్సార్‌సీపీ హయాంలోనే జరిగింది. చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా మేనిఫెస్టోను కేవలం రెండు పేజీలకు కుదించి.. అది మాకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిదని చెప్పి ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రభుత్వ కార్యాలయం, సీఎంవో, ప్రతి మంత్రి కార్యాలయంలో, ప్రతి కలెక్టర్ కార్యాలయంలోనూ కనిపించేలా ఏర్పాటు చేశాం. సంక్షేమ క్యాలండర్‌ను కూడా బడ్జెట్‌తోపాటు ప్రవేశపెట్టి ఏ నెలలో ఏ పథకం అమలవుతుందో చెప్పి.. అలా చెప్పిన తేదీకి బటన్ నొక్కి నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన చరిత్ర రాష్ట్రంలోనే కాకుండా దేశంలో మన పార్టీ హయాంలోనే జరిగింది. అంతగా వ్యవస్థలో మార్పులు చేశాం. గతంలో ప్రభుత్వ సొమ్ము రూపాయి ఇస్తే... 15 పైసలు మాత్రమే ప్రజలకు చేరుతుందన్న నానుడిని మార్చి.. లంచాలు, వివక్ష లేకుండా ఏకంగా రూ.2.73 లక్షల కోట్లు బటన్ నొక్కి ప్రజలకు ఇచ్చింది కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే. ఒకవైపు కోవిడ్ ఉన్నా.. రాష్ట్రం అతలాకుతలం అవుతున్న పరిస్థితులు కనిమిస్తున్నా.. ఆదాయాలు తగ్గినా.. అనుకోని ఖర్చులు పెరిగినా ఏ రోజూ సాకులు వెతకలేదు. ప్రజలకు చెప్పిన ప్రతి మాటను నెరవేర్చాం.

**హామీల అమలుతో పాటు అభివృద్ధి..**

ఒకవైపు చెప్పిన ప్రతి మాటనూ నెరవేర్చి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ మరోవైపు రాష్ట్రంలో కనీవినీ ఎరుగని అభివృద్ధి కూడా చేశాం. ప్రభుత్వ బడుల రూపురేఖలు మారాయి. నాడు %-% నేడు అనే ఉజ్వల కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలల్లో మొదలైంది. ఇంగ్లీషు మీడియం, సీబీఎస్‌ఈ నుంచి ఐబీ వరకు ప్రభుత్వ స్కూళ్ల ప్రయాణం మొదలైంది. మూడో తరగతి నుంచి టోఫెల్ శిక్షణ క్లాసులు మొదలయ్యాయి. మొట్టమొదటిసారిగా పిల్లల చేతుల్లో బైలింగ్యువల్ పాఠ్య పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయి. ఆరో తరగతి నుంచి డిజిటల్ బోధన అందించాం. ఎనిమిదో తరగతికి వచ్చేసరికి పిల్లలకు ట్యాబులు అందచేశాం. ఇవన్నీ రావడంతో ప్రైవేట్ స్కూళ్లు.. ప్రభుత్వ బడులతో పోటీ పడాల్సి వచ్చింది. ఒకవైపు తల్లులను ప్రోత్సహిస్తూ అమ్మఒడి ఇస్తూ.. మరోవైపు ఆ పిల్లలు ప్రపంచంతో పోటీ పడేలా చదువుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. తొలిసారిగా గ్రామాల్లో విలేజ్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లు అందుబాటులోకి తెచ్చాం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల కొరత లేకుండా చేశాం. దేశం మొత్తంమీద గవర్నమెంటు ఆసుపత్రుల్లో స్పెషలిస్టు డాక్టర్ల కొరత 61 శాతం ఉంటే ఏపీలో మాత్రం స్పెషలిస్టు డాక్టర్ల కొరత కేవలం 4 శాతం మాత్రమే నమోదైంది. జీరో వేకెన్సీ పాలసీ తీసుకొచ్చాం. ప్రభుత్వ ఆసుపత్రులను నాడు నేడు ద్వారా బలోపేతం చేశాం. డబ్ల్యూహెచ్‌వో, జీఎంపీ ప్రమాణాలు గల ఔషధాలను మాత్రమే ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులోకి తెచ్చాం. దేశంలో ఎక్కడా జరగని విధంగా ఏకంగా 17 మెడికల్ కాలేజీలను మన హయాంలోనే కట్టడం ప్రారంభించాం. పేదవాడికి ఉచితంగా వైద్యం అందిస్తూ ప్రొసీజర్లను వెయ్యి నుంచి ఏకంగా 3,300 వరకు తీసుకెళ్లడంతోపాటు రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరించాం.

### అప్పటివరకు ఎన్నికలు జరిగే

# అవకాశం లేనట్టే

(మొదటి పేజీ తరువాయి)

బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో, పార్లమెంటులో బిల్లు ఆమోదానికి సమయం పట్టే అవకాశం ఉందని, దీనితో మే లేదా జూన్ నాటికి 'స్థానిక'ఎన్నికలు జరగవచ్చని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేలో పాల్గొనని 3.1 శాతం (దాదాపు 16 లక్షల మంది) వివరాల నమోదు కోసం మరో విడత సర్వే నిర్వహించాలని నిర్ణయించామని సీఎం రేవంత్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాకు చెప్పారు. ఆ సర్వే తర్వాత బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సాధిస్తామని తెలిపారు. తద్వారా 'స్థానిక'ఎన్నికలను వాయిదా వేస్తున్నట్టు పరోక్షంగానే బయటపెట్టారనే చర్చ జరుగుతోంది. ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడినట్టేనని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదించి పార్లమెంట్‌కు పంపడం, అక్కడ ఆమోదం పొందడానికి సమయం పట్టే అవకాశం ఉండటంతో.. రాష్ట్రంలో రిజర్వేషన్లు ఖరారు కాక స్థానిక ఎన్నికలు మరికొన్ని నెలలు వాయిదా పడవచ్చని రాజకీయవర్గాల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది. పంచాయతీరాజ్, మున్సిపాలిటీల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించిందని, మే లేదా జూన్‌లో ఈ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయని సమాచారం. బీసీ డెడికేటెడ్ కమిషన్ వేగంగా అధ్యయనం పూర్తి చేసి సర్కారుకు నివేదిక అందజేయడం, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ నివేదిక అందడం, కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ అంశాలపై అసెంబ్లీలో చర్చ వంటి పరిణామాలు వేగంగా జరిగిపోయాయి. అదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఈనెల 15వ తేదీలోగా వస్తుందని కొందరు మంత్రులు బహిరంగంగా ప్రకటించారు. ఎన్నికలకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖలు కసరత్తు చేపట్టాయి. సిబ్బందికి శిక్షణ, జిల్లా కలెక్టర్లకు ఓరియంటేషన్ కార్యక్రమాలు కూడా పూర్తి చేశారు. వారంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి.. ఈ నెలాఖరు లేదా మార్చి మొదటి వారంలోగా మండల, జిల్లా పరిషత్, ఆ తర్వాత వారం రోజుల వ్యవధి ఇచ్చి పంచాయతీ ఎన్నికలు నిర్వహించవచ్చని ప్రచారం జరిగింది. బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల బ్యాలెట్ పేపర్లపై 'నోటా' గుర్తు చేర్పు అంశంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం కూడా జరిగింది.

**ఎన్నికలపై భిన్నాభిప్రాయాల మధ్య**

స్థానిక సంస్థలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలా, వద్దా అన్న అంశంపై బుధవారం సీఎం ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగిందని తెలిసింది. తక్షణమే ఎన్నికలకు వెళ్లాలని కొందరు మంత్రులు ప్రతిపాదించగా.. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు తదితరులు రిజర్వేషన్లపై బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారని తెలిసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై చట్టబద్ధత కల్పించే దిశగా ముందుకెళ్లాలని వారు స్పష్టం చేశారని సమాచారం. స్థానిక సంస్థలకే కాకుండా విద్య, ఉద్యోగపరంగా కూడా బీసీలకు తగిన రిజర్వేషన్లను కల్పించాలని వారు అభిప్రాయపడ్డారని తెలిసింది. మరోవైపు వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుంటే కేంద్రం నుంచి అందాల్సిన విధులు రావని.. వీలైనంత త్వరగా నిర్వహించాలని కొందరు మంత్రులు సూచించారని సమాచారం. అయితే ఈ అంశం చాలా సున్నితమైనదని.. బీసీల రిజర్వేషన్లు కీలకమని, ఈ విషయంలో విధుల కంటే కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధత ముఖ్యమని సీఎం రేవంత్‌తోపాటు మరికొందరు అభిప్రాయపడ్డారని తెలిసింది. ఈ క్రమంలో బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని, అసెంబ్లీలో బిల్లును ఆమోదించి, తమిళనాడు తరహాలో తొమ్మిదో షెడ్యూల్‌లో ఈ అంశాన్ని పొందుపరచాలని కేంద్రాన్ని కోరాలని నిర్ణయించారని సమాచారం.

# కోళ్ల బర్డ్‌ఫ్లూపై అధికారుల అలర్ట్

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోళ్ళకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి మరణిస్తుండటంతో తెలంగాణ అధికారులు అలెర్ట్ అయ్యారు. తెలంగాణా ప్రజలు చికెన్ తక్కువగా తినాలని, అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అయితే తెలంగాణాలో బర్డ్ ఫ్లూ లేదని, ఒక్క కేసు కూడా నమోదు కాలేదని అధికారులు సైతం చెప్తున్నారు. అయినప్పటికీ పలు జాగ్రత్తలు తీసుకుంటున్న తెలంగాణా ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఆంధ్ర నుండి తెలంగాణకు వచ్చే సరిహద్దుల్లో తనిఖీలు పెంచింది. కోదాడ మండలం రామాపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ కొనసాగుతుంది. ఈ నెల 7తారీకు నుండి రాష్ట్ర బార్డర్ చెక్ పోస్టుల వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి బర్డ్ ఫ్లూ లేకపోయినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యాధి వ్యాప్తించకుండ చర్యలు తీసుకుంటున్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు కోళ్ళ ఫారాలను సందర్శించి రైతులకు సూచనలు చేస్తున్నారు. దాణా తెచ్చే వాహనాలు సైతం శానిటైజ్ చేసి కోళ్ళ ఫారాలకు అనుమతించాలని, శానిటైజ్ చెయ్యకుంటే ఇబ్బంది వస్తుందని అంటున్నారు. ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి వెల్లడించారు. ఇప్పటివరకు అందిన వివరాల ప్రకారం ఇతర కారణాలతో కోళ్లు మరణించినట్టు ఆయన పేర్కొన్నారు. చికెన్ తినొచ్చా? అధికారులు చెప్తుందిదే తెలంగాణ రాష్ట్రంలో చికెన్ తినడం వల్ల ఎటువంటి ఇబ్బంది లేదని ఆయన తెలిపారు. సోషల్ మీడియాలో చికెన్ తినకూడదని తప్పుడు ప్రచారం జరుగుతుందని, ఆ ప్రచారాన్ని నమ్మవద్దని వెల్లడించారు. వరంగల్, ఖమ్మం జిల్లాలో కోళ్ల మృతి పైన రక్త నమూనాలను ల్యాబ్ కు పంపించామని, అవి ఇతర కారణాలతో మృతి చెందినట్లు తేలిందని ఆయన అన్నారు బర్డ్ ఫ్లూ పై పౌల్ట్రీ రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు.



# వైసీపీ హయాంలో అధ్వానస్థితిలో వసతి గృహాలు






**కూటమిప్రభుత్వం రాగానే 45లక్షలతో ఎస్సిహాస్టల్ భవనం ఆధునికరణ**

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**(ఒంగోలు పిబ్రవరి 12 అస్త్రంన్యూస్ ):** అద్దంకి నియోజకవర్గంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ బుధవారం పర్యటించారు.సంతమాగులూరులో మరమత్తులు పూర్తయిన ఎస్సీ హాస్టల్ ను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 45 రూపాయలతో లక్షల నిధులతో ఎస్సీ హాస్టల్ భవనాల ఆధునీకీకరణ చెయ్యడం జరిగిందన్నారు.వైసీపీ హయాంలో అధ్వాన స్థితికి చేరుకున్న వసతి గృహాలు చేరాయని విమర్శించారు.నాడు టీడీపీ హయాంలో 170 మందితో కళకళలాడిన హాస్టల్ వైసీపీ హయాంలో 30 మందికే పరిమితమైందని అన్నారు.రాష్ట్రములో వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎస్సీ ఎస్టీ హాస్టళ్లు శిధిలావస్థకు చేరాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతోపాటు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





## గుర్రపుశాల వారి వివాహ వేడుకలో పాల్గొన్న దద్దాల

**(కనిగిరి పిబ్రవరి 12 అస్త్రంన్యూస్ ):** కనిగిరి మండలం తుమ్మకుంట పంచాయతీ కి చెందిన గుర్రపుశాల బాలరాజు,రాజ్యం గార్ల కుమారుడు గుర్రపుశాల రమేష్ వివాహ వేడుకలో పకనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ బుధవారం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, కౌన్సిల్లర్ రామణబోయిన ప్రశాంతి శ్రీనివాస్,సీనియర్ నాయకులు పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,స్టూడెంట్ విభాగం అధ్యక్షులు సంగటి మహేంద్ర రెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,సర్పంచ్ ఓబులేసు,తెల్లగడ్డం వెంకట్రావు,తెల్లమేకల లక్ష్మణ్,కకేశవ,జయరావు, రోశయ్య,పెన్నా అల్లూరయ్య, గుర్రపుశాల చిన్న రోశయ్య, గుర్రపుశాల పెద రోశయ్య, గుర్రపుశాలకిష్టయ్య,అంబటి విజయ్,సర్పంచ్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి,ముల్లంగి శ్రీహరి రెడ్డి,సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి,గంజి రవీంద్రరెడ్డి,మడతల వెంకటేశ్వర రెడ్డి,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**కనిగిరి : అస్త్రం న్యూస్ :** కనిగిరి పట్టణంలోని గార్లపేట రహదారిలో శ్రీ దొంతులమ్మ తల్లి ఆలయంలో కొలువైన శ్రీ ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో మాఘ పౌర్ణమి సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ నిర్వాహకులు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని భక్తులు శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణాన్ని తిలకించేందుకు ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలిరాగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసి కళ్యాణం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి అద్దంకి బాల రంగయ్య ,నాగలక్ష్మి దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గం డాక్టర్ ఆర్ రామయ్య నాయుడు, టంగుటూరి గోవిందరావు, కొప్పరపు బాల వెంకట సుబ్బారావు, ముండ్లమూరి మాలకొండయ్య, కిషోర్, ఇన్నమూరి సుబ్బారావు , భక్తులు పాల్గొన్నారు.

## చెత్తకుండీలు ఏర్పాటు చేయాలని జనసేన నాయకులు వినతి పత్రం

**సింగరాయకొండ: అస్త్రం న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ ప్రవేశపెట్టిన భారత్ మిషన్ లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు ఆశయాలు గనుగుణంగా ప్లీజ్ అండ్ గ్రీన్ ఎనర్జీ లో భాగంగా పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛ మంచినీరు సింగరాయకొండ మండలం పాకల గ్రామంలో ఏర్పడుతున్న చెత్తను ఎక్కడ వేయాలో తెలియక చెత్తను కాలుస్తున్నారు దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం పాకల గ్రామ సెక్రెటరీ ఎస్.కె సైదులు కి జనసేన పార్టీ తరపున తెలియజేసి అదే క్రమంలో చెత్త వేసుకోవడానికి సిమెంటు ట్యాంకులను గ్రామంలో ఏర్పాటు చేయవలసిందిగా పాకల గ్రామ సర్పంచి అందుకు సహకరించవలసిందిగా జనసేన పార్టీ తరపున కోరడమైనది. అదే అదే క్రమంలో గ్రామంలో ఉన్న ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్స్ ప్రజలకు సరఫరా చేసే నీళ్ల లో ఉండే టీడీస్, మినరల్స్,క్యాల్షియం తగిన మోతాదులో నిబంధనల అనుసరించి జరుగుతుందో లేదో గ్రామ సర్పంచి మరియు పంచాయతీ సెక్రెటరీ పర్యవేక్షించి ప్రజలకు పరిశుభ్రమైన పూర్తిస్థాయిలో శుద్ధి చేసిన త్రాగు నీటిని వాటర్ ప్లాంట్ ద్వారా ప్రజలకు అందించవలసిందిగా జనసేన పార్టీ తరపున కోరడమైనది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సింగరాయకొండ మండల అధికార ప్రతినిధి సంకే నాగరాజు సంకే నాగార్జున మరియు జన సైనికులు పాల్గొనడం జరిగినది.







## ఆధ్యాత్మిక యాత్రలకు ఏ.పి.టూరిజం పెద్దపీట


**కుంభమేళ యాత్ర కు ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ ప్రత్యేక బస్ సౌకర్యం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో ఏ. పి. టూరిజం అభివృద్ధి.**

**ఏ.పి.టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ.**

**(ఒంగోలు పిబ్రవరి 12 అస్త్రంన్యూస్ ):** ఆధ్యాత్మిక యాత్రలకు ఆంధ్రప్రదేశ్ టూరిజం ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేసిందని ఏపి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తెలిపారు.ఉత్తర్ ప్రదేశ్ ప్రయగరాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళ లో పాల్గొను యాత్రికుల సౌకర్యం కోసం ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ రెండు ఏ.సి బస్ లను ఏర్పాటు చేసిందని మొదటి బస్ నెల్లూరు నుండి ఒంగోలు విజయవాడ మీదగా రాజమండ్రి, విశాక పట్నం, ఒరిస్సా నుండి ఉత్తర్ ప్రదేశ్ లోని కాశీ,ప్రయగరాజ్,ఇతర తీర్థ యాత్ర దేవాలయాలకు భక్తుల కోసం వసతులు, ఆహారం సౌకర్యంతో మల్టీ యాక్సిల్ ఏ.సి బస్ ఈ రోజు ఒంగోలు నుండి టూరిజం కార్పొరేషన్ ట్రాన్స్పోర్ట్ జనరల్ మేనెజర్ శశిధర్ తో కలసి హెూటల్ సరోవర్ వద్ద ప్రారంభించినట్లు డా. బాలాజీ తెలిపారు.ఈ సందర్బంగా డా బాలాజీ మీడియా తో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు ఆంధ్రప్రదేశ్ లోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలు ఆలయాలకు పర్యాటకులు, భక్తులు సందర్శించే విధంగా నూతన టూరిజం ప్యాకేజీలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు అలాగే తిరుపతి నుండి అరుణాచలం, తిరుపతి నుండి బెంగుళూరు, మైసూర్,ఊటి, తిరుపతి నుండీ చెన్నై ఊటి, విశాఖపట్నం నుండి లంబసింగి, అరకు అన్నవరం సింహాచలం, శ్రీ శైలం, విజయవాడ మొదలగు ప్రాంతాలకు టూరిజం శాఖ తరపున బస్సులు, వసతి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని డాక్టర్ బాలాజీ తెలిపారు భారత దేశంలోనే ఆంధ్రప్రదేశ్ టూరిజం ఒక రోల్ మోడల్ గా ఉండే విధంగా టూరిజం కార్పొరేషన్ ని అభివృద్ధి చేస్తున్నట్టుగా ఆయన అన్నారు.

## శ్రీలక్ష్మి గణపతి శిలా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**చంద్రశేఖరపురం : అస్త్రం న్యూస్:** మండలం లోని అయ్యలూరివారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మి గణపతి శిలా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో కనిగిరి మాజీ శాసన సభ్యులు కదిరి బాబురావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భగా కదిరి బాబురావు గారికి ఆలయ అర్చకులు ,గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాల నారాయణ రెడ్డి,వైస్ ఎంపిపి భూమిరెడ్డి వెంకట రెడ్డి, మాజీ ఎంపీటీసీ మునగల నారాయణ రెడ్డి ,ముత్యాల రమణారెడ్డి,జి. రమణారెడ్డి, జి.తిరుమలకొండా రెడ్డి,పెద్దిరెడ్డి రామిరెడ్డి, పాలగుళ్ళ మోహన్ రెడ్డి,నారాయణ రెడ్డి,యస్ శివారెడ్డి,పట్నం తిరుపతయ్య,తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ రహదారి భద్రత మహెూత్సవాలు కార్యక్రమం

**కందుకూరు : అస్త్రం న్యూస్ :** 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా 12 న కందుకూరు ఆటో యూనియన్ ఆటో డ్రైవర్ సోదరులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సును కార్యక్రమాన్ని కందుకూరు లోని ఏరియా హాస్పిటల్ వద్ద కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి శ్రీమతి టీవీఎన్ లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్క డ్రైవర్ సోదరులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అదేవిధంగా ఆటోలో పరిమితికి మించి ప్రజలను తీసుకొని వెళ్లవద్దని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ఆటో నడుపు వారు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకొని ఉండవలెనని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెన్నూరి రాంబాబు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనములు నడుపరాదని, ఆటో నడుపునప్పుడు తప్పనిసరిగా ఆటో యొక్క ధ్రువపత్రాలను ఫిట్నెస్ మరియు పర్మిట్ చెల్లుబాటు లో ఉండే విధంగా ఎప్పటికప్పుడు చూసుకోవాలని తెలియజేశారు.

## జేఈఈ మెయిన్స్ లో డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల విద్యార్థుల ప్రతిభ

**జేఈఈ అడ్వాన్స్ కి అర్హత సాధించిన 110 మంది విద్యార్థులు**

**విద్యార్థులకు మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినంధనలు**



**అస్త్రం న్యూస్ :** జేఈఈ మెయిన్స్ లో పర్సంటైల్ సాధించి జేఈఈ అడ్వాన్స్ కి అర్హత సాధించిన డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల విద్యార్థులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినంధనలు తెలిపారు. కర్నూలు జిల్లా చిన్న టేకూరు, ఎన్టీఆర్ జిల్లా ఈడుపుగల్లు, గుంటూరు జిల్లా అడవి తక్కెళ్లపాడులలోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ప్రత్యేకంగా విద్యార్థులకు జేఈఈకి ఉచితంగా ప్రభుత్వం శిక్షణిస్తోంది. ఈ మూడు పాఠశాల్లలో మొత్తం 190 మంది విద్యార్థులు శిక్షణ పొందగా అందులో 110 మంది అడ్వాన్స్ కి అర్హత సాధించారు. 11 మంది విద్యార్థులు 90 కి పైగా పర్సంటైల్ సాధించారు. చినటేకూరు గురుకుల విద్యార్థి అడపాక నవీన్ 97.61 శాతం పర్సంటైల్ సాధించి మొదటి స్థానంలో నిలిచాడు. ఈ సంధర్బంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....కష్టపడి చదివిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన అధ్యాపక సిబ్బందికి అభినందనలు. వీరి స్పూర్తితో వచ్చే ఏడాది మరింత మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్ లో పర్సంటైల్ సాధించాలి. కూటమి ప్రభుత్వంలో కార్పోరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో విద్యాభోధన అందిస్తున్నాం. విద్యార్థులకు విద్యతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. విద్యకు మా ప్రభుత్వం ఎంత ఖర్చైనా భరిస్తుంది. పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి లక్ష్యమని మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు.






## గుర్రపుశాల తమడపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**యర్రగొండపాలెం : అస్త్రం న్యూస్:** మండలంలోని తమడపల్లి మరియు గుర్రపుశాల గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న కంది, మిరప పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె .వి. శేషా రెడ్డి మాట్లాడుతూ వ్యయవసాయ శాఖ ద్వార ప్రతిష్టాత్మక0గా నిర్వహిస్తున ఫార్మర్ రిజిస్ట్రీ నందు పాస్ బుక్ ఉన్న ప్రతి రైతు మీ గ్రామాలలో ఉన్న రైతు సేవ కేంద్ర వద్దకు వెళ్లి తప్పని సరిగా అందరు ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ నందు 11 అంకెల గల రైతు గుర్తింపు సంఖ్య ను నమోదు చేసుకోవలసిందిగా తెలియజేసారు. ఈ భూ ఆధారిత గుర్తింపు కార్డు ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వార లభ్యమయే పి.యం.కిసాన్ ,అన్నదాత సుఖీభవ ,పంటల భీమ ,పంట రుణాలపై వడ్డీ రాయితీ ,సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు మరియు ప్రకృతి వైపరీత్యాల వాళ్ళ వంట నష్టం జరిగితే సత్వర పరిహారం అందుతుంది అని తెలియజేసారు.అదే విదంగా కందులు సాగు చేసిన ప్రతి రైతు కూడా రైతు సేవ కేంద్రం నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని వివరించారు..ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి .కె.వి.శేషా రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి యల్.మాల్యాద్రి,గ్రామా రైతు సేవ కేంద్రం సిబ్బందిసూరజ్ బాషా, మణి కుమార్ మరియు గ్రామా రైతులు పాల్గొన్నారు.




## సీసీ కెమెరాలు అందజేసిన ఆర్.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు

**(పొదిలి పిబ్రవరి12 అస్త్రంన్యూస్ ):** నేర నియంత్రణ కోసం పొదిలిపోలీసులు మండలంలోని వివిధ గ్రామాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చెయ్యనున్నారు. అందులో భాగంగా పొదిలి ఆర్.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ సయ్యద్ ఇమాంసా, డాక్టర్ నారాయణ, డాక్టర్ భాస్కర్, డాక్టర్ నారాయణ, డాక్టర్ హనుమంతరావు లను అభినందించిన ఎస్సై వి.వేమనకు 5 సిసి కెమెరాలను బహుకరించారు.నేర నియంత్రణలను కట్టడి చేసేందుకు చేస్తున్న ఈ కార్యక్రమంలో మండల ప్రజలు భాగస్వాములు కావాలని ఎస్సై వి.వేమన కోరారు. ఆర్ యంపి డాక్టర్స్ అసోసియేషన్ నాయకులను ఆయన అభినందించారు

## కూటమి అభ్యర్థిని గెలిపించండి

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం చేశారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మద్దతుగా కొవ్వూరు మండలం లో వేములూరు, సీతంపేట, మద్దూరు, వాడపల్లి ప్రభుత్వ పాఠశాలలు సచివాలయ ఉద్యోగస్తులను కలిసి కూటమి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.







# భూముల రీసర్వేలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### కొత్తపట్నం మండలంలో పర్యటించిన కలెక్టర్

**(ఒంగోలు పిబ్రవరి 12 అస్త్రంన్యూస్ ):** భూముల రీసర్వేలో నిర్లక్ష్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. బుధవారం ఆమె కొత్తపట్నం మండలంలోని గాదెపాలెం గ్రామంలో పర్యటించారు. ఈ గ్రామంలో జరుగుతున్న రీసర్వేను పరిశీలించారు. ఈ గ్రామంలో 124 మంది రైతులకు చెందిన సుమారు 650 ఎకరాలను సర్వే చేశామని, విలేజ్ బౌండరీ కూడా సర్వే చేశామని, ప్రభుత్వ భూముల సర్వే 50 శాతం పూర్తయిందని అధికారులు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఎంతమంది రైతులకు సంబంధించిన భూములను ఈరోజు సర్వే చేశారు? ఎన్ని టీములు ఫీల్డ్ విజిట్లో ఉన్నాయి అని అధికారులను అడిగారు. నాలుగు టీములు ఫీల్డ్ లో పనిచేస్తున్నాయని, ఒక్కో టీముకు 20 ఎకరాల చొప్పున కేటాయించామని అధికారులు తెలిపారు. దీనితో ఆర్డీవో శ్రీమతి లక్ష్మీ ప్రసన్న ద్వారా ఇద్దరు రైతులకు ఫోన్ చేయించారు. ఎన్ని రోజుల ముందుగా సర్వేకు సంబంధించిన నోటీసులు ఇచ్చారు మీసమక్షంలోనే భూములను సర్వే చేశారా అని ఆర్డీవో ద్వారా ఆరా తీశారు. భూముల మ్యుటేషన్ విషయంలో నిబంధనలు ఉల్లంఘించరాదని అధికారులకు ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సర్వేశాఖసహాయ సంచాలకులు గౌస్ బాషా, తహసీల్దారు మధుసూదనరావు, మండల సర్వేయర్, ఇతర సిబ్బంది ఉన్నారు.

# ఇంకుడుగుంతల నిర్మాణాలు లక్ష్యం మేరకు పూర్తిచెయ్యాలి

### స్వచ్ఛాంద్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యండి

### మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన కలెక్టర్

**(ఒంగోలు పిబ్రవరి 12 అస్త్రంన్యూస్ ):** ఇంకుడు గుంతల నిర్మాణాన్ని లక్ష్యం మేరకు చేపట్టడంపై తక్షణమే దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా ఆదేశించారు. బుధవారం ప్రకాశం భవనం నుంచి ఎంపీడీవోలు , మున్సిపల్ కమిషనర్లు, ఏ.పి.ఓ.లు, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈనెల 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఇంకుడు గుంతల నిర్మాణ పనులను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మన జిల్లాలో సుమారు 15 వేల ఇంకుడుగుంతలు నిర్మించాలని లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. వీటి నిర్మాణ పరిమాణం, ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం, తదితర అంశాలను ఆమె వివరించారు. ఆయా విషయాలను లబ్ధిదారులకు తెలిపి, నిర్మాణానికి అవసరమైన సామాగ్రిని రెండు రోజుల్లో సమకూర్చుకొని, శనివారం జిల్లావ్యాప్తంగా ఈ పనులు ప్రారంభమయ్యేలా పర్యవేక్షించాలని డ్వామా అధికారులను ఆదేశించారు.తడిచెత్త, పొడిచెత్త , ప్రమాదకర వ్యర్థాలను ఇంటివద్దే వేరు చేసేలా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ఇప్పటికే నిర్మించిన ' చెత్త నుంచి సంపద తయారీ కేంద్రా'లు అన్నింటినీ ఈనెల 15వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవడంపై దృష్టి సారించాలని ఆదేశించారు. నిర్మాణంలో ఆగిపోయిన వాటిని పూర్తి చేయటంపైనాపూర్తి చేయటంపైనా దృష్టి సారించాలన్నారు. బాల్య వివాహాలు, పోషకాహార లోపాలను నివారించడం కోసం 'బంగారు బాల్యం' కార్యక్రమంలో భాగంగా రూపొందించిన సర్వేను వెల్ఫేర్ అసిస్టెంట్లు, గ్రామ , వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈవీడియో కాన్ఫరెన్సులో డ్వామా పి.డి. జోసఫ్ కుమార్, డీ.పి.ఓ. గొట్టిపాటి వెంకట నాయుడు , జెడ్పి సిఈఓ చిరంజీవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.






## ఎస్సీ హాస్టల్ నిర్మాణ పనులను పరిశీలించిన శాసనసభ్యులు ఉగ్ర

**కనిగిరి : అస్త్రం న్యూస్ :** మండలంలోని కంచర్ల వారి పల్లి హై స్కూల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న ఎస్సీ హాస్టల్ నిర్మాణ పనులను శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం పరిశీలించడం జరిగింది. హాస్టల్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి అధికారులకు కాంట్రాక్టర్లకు పలు సూచనలు ఆయన ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ హాస్టల్ నిర్మాణం ద్వారా ఎస్సీ విద్యార్థులకు మరింత అనుకూల వసతి సౌకర్యాలు ఉండే విధంగా ప్రాంగణ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే అధికారులను, కాంట్రాక్టర్లను కోరడం జరిగింది. అంతేకాకుండా పనులలో నాణ్యత ఉండాలని త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన అధికారులను కాంట్రాక్టర్లను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అధికారులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ రాధిక

**మార్కాపురం : అస్త్రం న్యూస్ :** ప్రకాశం జిల్లా మార్కాపురం.. పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక ప్రారంభించారు. బుధవారం ఆమె కొబ్బరికాయలు కొట్టి నూతన ప్లాంట్ ను ప్రారంభించి, నిర్వహకులు మాజీ కౌన్సిలర్ మద్రి ఝాన్సీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు తక్కువ ధరకే శుద్ధ జలాలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చు కోవాలని, వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు....



# మహిళా సంరక్షణ పోలీసు (యం ఎస్ పీ ) సేవలను సద్వినియోగం చేసుకోవాలి: ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో పని చేస్తున్న మహిళా సంరక్షణ పోలీసుల సేవలను క్షేత్ర స్థాయిలో వినియోగించుకోవాలని ఎస్పీ వకుల్ జిందల్ బుధవారం పోలీసు అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమస్యలను యంఎస్పీల సహకారంతో గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. గ్రామం/వార్డు పరిధిలోకి కొత్తగా వచ్చే వ్యక్తులను గుర్తించాలని, వారు ఏ ప్రాంతం వారు, ఎందుకు, ఎక్కడ నుండి వచ్చింది తెలుసుకోవాలన్నారు. ప్రజలకు సైబర్ మోసాలు, మహిళా రక్షణకు అండగా ఉండే చట్టాలు, రహదారి భద్రత, మహిళా భద్రత పట్ల, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను, సంకల్పం వంటి కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వారంలో ఒకసారి యంఎస్పీలతో సంబంధిత ఎస్హెచ్ఓలు సమావేశం నిర్వహించి, క్షేత్ర స్థాయిలో విషయాలు గురించి అడిగి తెలుసుకోవాలని, ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నేరాలు, మోసాలు, గ్రామ తగాదాలు, భూతగదాలు, రాజకీయ వివాదాలు గురించి ముందస్తు సమాచారాన్ని సేకరించి, వాటిని ఉన్నతాధికారుల దృష్టికి చేరవేసే విధంగా చూడాలన్నారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా ముందస్తు సమాచారం యంఎస్పీలకు లభ్యమయ్యే విధంగా సమాచార వ్యవస్థను మెరుగుకావాలని, గ్రామాల్లో పేకాటలు, కోడి పందాలు, బెల్టు షాపులు వంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా సమాచారం సేకరించి, ఉన్నతాధికారులకు అందించాలన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, గ్రామాల్లో, వార్డుల్లో



సీసీ కెమెరాలు స్వచ్ఛందంగా ప్రజలు ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించాలన్నారు. ఎంఎస్పీ సేవలను క్షేత్ర స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పోలీసులకు తెలియకుండా ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు సమాచారం సేకరించి, వివాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.



## మంత్రి సంధ్యారాణి కలిసిన జూనియర్ కళాశాల సిబ్బంది

**పాచిపెంట అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి ని పాచిపెంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపక బృందం కలసి సమస్యలు వివరించారు.కళాశాలలో హాస్టల్ సదుపాయం కల్పించాలని కోరుతూ మంత్రి సంధ్యారాణి కి వినతి పత్రం సమర్పించారు. 2025-26 సం,, కళాశాల ప్రవేశాలకు ప్రచారం చేసే క్రమంలో చుట్టు ప్రక్కల ఉన్న గిరిజన గ్రామాల్లో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సుముఖత వ్యక్తం చేస్తున్నారని మంత్రికి వివరించారు.గిరిజన విద్యార్థుల తల్లితండ్రుల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా హాస్టల్ సదుపాయం ఉంటేనే కళాశాలలో చేర్పిస్తామని చెపుతున్నారని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు.సమస్యను విని సానుకూలంగా స్పందించి, హాస్టల్ సదుపాయం కల్పించుటకు కృషి చేస్తానని మంత్రి సంధ్యారాణి హామీ ఇచ్చారు.



## మేనమామ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**అస్త్రం న్యూస్, ఎల్లారెడ్డిపేట ప్రతినిధి ఫిబ్రవరి:12:** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన మేనమామ ఇటీవల అనారోగ్యంతో ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో మరణించారు.ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బెస్త నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి మేడిపల్లి సత్యం నివాళులర్పించారు.అతని మేనమామ కుటుంబ సభ్యులను బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారి స్వగృహానికి వచ్చి పరామర్శించారు.ఈ సందర్భంగా అతని కుమారులు ఎల్లారెడ్డిపేట మండల శనార్తి తెలంగాణ విలేఖరి బెస్త నరేష్,సురేందర్,కృష్ణ, లను అతని సోదరులకు మేడిపల్లి సత్యం మనో ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు.మేనమామ బెస్త నర్సయ్య దినకర్మ కు అయ్యే ఖర్చుల కోసం మేడిపల్లి సత్యం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.అక్కడ ఏఎంసి డైరెక్టర్ సత్యం రెడ్డి,భాస్కర్ రెడ్డి,కోరుట్లపేట మాజీ సర్పంచ్ మేడిపల్లి దేవానందం తదితరులు పాల్గొన్నారు..


## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి రిమాండ్...



అస్త్రం ప్రతినిధి ఇల్లంతకుంట మండలంలో రహీమ్ ఖాన్ పెట్ గ్రామంలో కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన గంట సమ్మవ్వ %ం/శీ% కొమురయ్య , 27 సంవత్సరాలు వయస్సు, గంగిరెద్దుల కులం అను ఆమె తన భర్త కొమురయ్య ఆదేశాల మేరకు పిడిఎస్ రైస్ అక్రమంగా రహీమ్ ఖాన్ పెట్ గ్రామం లోని ప్రజల నుండి పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేస్తుండగా ఇల్లంతకుంట పోలీసు వారు ఆమెను పట్టుకొని ఆమె నుంచి 1.5 క్వింటాల్స్ బియ్యం స్వాధీనపరచుకొని వారిద్దరిపై మీద కేసు చేసి ఆమెను ఈ రోజు రిమాండ్ చెయ్యడం జరిగింది.ఇలా ఎవ్వరైనా పిడిఎస్ రైస్ అక్రమంగా కొనుగోలు చేసినట్లుయితే కేసు చెయ్యడం జరుగుతుంది. అంతేగాక ఎవరైనా ఇలా చేస్తున్నట్లయితే పోలీస్ స్టేషన్ కి తెలియజేయగలరు.

## బోయినిపల్లి పి హెచ్ సి తనిఖీ చేసిన వైద్యాధికారులు

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి,12):** రాజన్న సిరిసిల్ల బోయినిపల్లి మండలం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సంపత్, డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ బోయినిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతి, అవుట్ పేషంట్ విభాగం, ల్యాబ్, డెలివరీ రూములను పరిశీలించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు 100% పురోగతి సాధించాలని సిబ్బందిని ఆదేశించారు. డాక్టర్ కార్తీక్, సూపర్వైజర్లు శశి కుమార్, హేమలత ఉన్నారు.





## ఘనంగా మహాసౌర్య యోగం ముగింపు

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** కొవ్వూరు శ్రీనివాస స్నానాల ఘట్టం పక్కృతి రావణబ్రహ్మ శివాలయ క్షేత్రంలో నిరసిస్తున్న మహాశౌర్యగం చివర రోజు 14 రోజు బుధవారం సూర్య ఉపాసకులు విక్రమాదిత్య ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ అనపర్తి శివరామకృష్ణ దంపతుల చే గణపతి, పూజా సూర్య నమస్కారాలు శ్రీ చక్ర,లలిత పూజ అరుణ పారాయణం మహా పూర్ణ హుతి జరిగాయి. విక్రమాదిత్య మాట్లాడుతూ లోక కళ్యాణార్థం కొవ్వూరు పట్టణంలో మహా సౌర యాగం జరపడం నా అదృష్టమని ప్రతి ఒక్కరు సూర్య ఆరాధన చేయాలని ఆరోగ్యం, సంపద, సంతానం,ఐశ్వర్యాన్ని ఇచ్చే ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడని ఆయన తెలియజేశారు. అన్నదాన కార్యక్రమం జరిగింది భారీగా భక్తులు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గత సెప్టెంబర్ నెలలో బెదిరింపులకు పాల్పడి, 20 లక్షల రూపాయల డిమాండ్ చేసిన వ్యక్తి ని అరెస్ట్ చేసి, రిమాండు చేసిన కరీంనగర్ రూరల్ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఐపీఎస్...




బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించిన కొత్తపల్లి పోలీసులు. నిందితుడు లండన్ లో ఉన్నట్లు విచారణ లో తేలగా గత అక్టోబర్ నెలలో లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేసిన అప్పటి కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ. అస్త్రం ప్రతినిధి:కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన మేడిపల్లి సత్యం కి గత సెప్టెంబర్ నెలలో 28వ తేదీన మధ్యాహ్నం మరియు రాత్రి సమయాల్లో అతనికి తెలియని నెంబర్ ం447886696497 నుండి వాట్సాప్ ద్వారా ఫోన్ కాల్ వచ్చిందని, అందులో నిందితుడు కాల్ లో మాట్లాడుతూ తనకు 20 లక్షల రూపాయలు చెల్లించాలని లేనియెడల తనను రాజకీయంగా అప్రతిష్టపాలు చేసి తన గౌరవానికి భంగం కలిగే చర్యలకు పాల్పడతానని మరియు తన ఇద్దరు పిల్లలను అనాథలు అయ్యేలా చేస్తానని బెదిరింపులకు గురిచేసినట్లు బాధితుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 339/2024 , భారతీయ న్యాయ సంహింత 308, 351(3), (4) , %ూవష 3(1)(తీ)(ం),3(2) (ఝ) శీట రాజం ం ూం (ూూ)ాూఎవఅఎవత్% యాక్ట్ 2015 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు పై విచారణ జరిపిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి లభించిన ఆధారాల ద్వారా నిందితుడు రంగారెడ్డి జిల్లా బోడుప్పల్ లోని భవానినగర్ కి చెందిన యాస అఖిలేష్ రెడ్డి (33) అని, ఇతడు ప్రస్తుతం లండన్ లో ఉన్నాడని, అక్కడినుండి బెదిరింపులకు పాల్పడ్డాడని తేలిందని సదరు నిందితుడిపై బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ ద్వారా లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేశామని అప్పటి కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ తెలిపిన విషయం విదితమే. ఇదిలా ఉండగా నిందితుడు ఈ నెల 9వ తేదీ కర్ణాటక లోని బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్నాడని, అది గమనించిన కర్ణాటక ఇమ్మిగ్రేషన్ అథారిటీ అఫ్ బెంగళూర్ అధికారులు నిందితుడైన యాస అఖిలేష్ రెడ్డి (33)ని అదుపులోకి తీసుకుని కొత్తపల్లి ఎస్సై కి సమాచారమిచ్చారు. ఎస్సై కొత్తపల్లి వెంటనే బయలుదేరి అక్కడికి చేరుకొని బెంగళూరు ఇమ్మిగ్రేషన్ అథారిటీ అధికారులను కలిసి నిందితుడిని సోమవారంనాడు అదుపులోకి తీసుకుని కరీంనగర్ తీసుకొచ్చామని కరీంనగర్ రూరల్ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఐపీఎస్ తెలిపారు. నిందితుడిని కోర్ట్ లో హాజరు పరచగా గౌరవ మేజిస్ట్రేట్ నిందితుడికి రిమాండ్ విధించగా కరీంనగర్ జైలుకు తరలించారు.సోషల్ మీడియా వేదికగా ఎవరినైనా బెదిరింపులకు పాల్పడిన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసిన చట్టప్రకారం కఠిన చర్యలు చేపడతామని కరీంనగర్ రూరల్ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఐపీఎస్ తెలిపారు.

## గెడ్డపువలస గ్రామంలో రైతు రిజిస్ట్రేషన్ పరిశీలన..

**వ్యవసాయ అధికారి శైలజ.**



**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** జిల్లా గరివిడి మండలం గెడ్డపువలస గ్రామంలో రైతుల రిజిస్ట్రేషన్ ను వ్యవసాయ అధికారి శైలజ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ భూమి ఉన్న ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేసుకుంటే యూనిక్ ఐడి ( భూ ఆధార్ ) నెంబర్ ఇస్తారని తెలిపారు. భూమి ఉన్న రైతులు రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఆధార్ కార్డు, ఆధార్ లింక్ ఉన్న ఫోన్ నెంబర్, పట్టాదారు పాస్ బుక్ తీసుకొని రైతులు వెళ్లాలని, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ రిజిస్ట్రేషన్ చేస్తున్నారని అన్నారు. ఆధార్ లింక్ ఉన్న ఫోన్ కు ఓటీపీలు వస్తాయని, ఫోన్ కు ఆధార్ లింక్ లేకపోతే మీ సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని తెలిపారు.భూ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన వ్యవసాయం సంబందించిన కేంద్ర రాష్ట్ర పథకాలు రైతు భరోసా, అన్నదాత సుఖీభవ, పియం కిసాన్ తదితర స్కీంలకు అర్హులు అవుతారని పేర్కొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నుండి కుర్ర రాకేష్ బహిష్కరణ

అస్త్రం ప్రతినిధిరాజన్న సిరిసిల్ల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల కమిటీ నుండి ఎస్ఎఫ్ఐ జిల్లా నాలుగో మహాసభలో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కుర్ర రాకేష్ ను ఎస్ఎఫ్ఐ నుండి బహిష్కరిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ప్రకటించింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 5 6 తేదీలలో జరిగిన జిల్లా మహాసభలో కుర్ర రాకేష్ ను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని కానీ సంఘం నిబంధనలకు విరుద్ధంగా పనిచేసినందుకు ఎస్ఎఫ్ఐకి నష్టం కలిగించే విధంగా ఎస్ఎఫ్ఐ నిబంధనలకి వ్యతిరేకంగా పనిచేయడం ద్వారా ఎస్ఎఫ్ఐ నుంచి బహిష్కరిస్తున్నట్లు భవిష్యత్తులో కుర్ర రాకేష్ కు ఎస్ఎఫ్ఐకి ఏలాంటి సంబంధం లేదని అన్నారు క్రమశిక్షణ చర్యలులో భాగంగా జిల్లా కమిటీ చర్యలు తీసుకున్నదని అన్నారు రాకేష్ కు పలు సార్లు తన ప్రవర్తన మార్చుకొమ్మని హెచ్చరించామని తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో భహిష్కరించామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్ గుండెల్లి కళ్యాణ్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సైరన్ మోగింది.మన్యం మౌనం వహించింది

## సీఎం చంద్రబాబు చట్టాన్ని సవరించబోమని వెల్లడి



**కొయ్యురు అస్త్రం ప్రతినిధి:** గిరిజనుల ప్రధాన చట్టం 1/70 సవరించి టూరిజం అభివృద్ధి చేయాలంటూ అసెంబ్లీ స్పీకర్ చేసిన వ్యాఖ్యలపై గిరిజనులు భగ్గుమన్నారు. అఖిలపక్ష ఆధ్వర్యంలో మంగళ వారాల్లో తలపెట్టిన 48 గంటలు రాష్ట్ర మన్యం బంద్ తొలి రోజు మండల వ్యాప్తంగా వున్న ప్రధాన రహదారి కూడళ్ళలో గిరిజనులు, అఖిలపక్ష నేతలు ఏకమై సంపూర్ణ బంద్ చేశారు. మన్యం మొత్తం స్తంభించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. 1/70 చట్టాన్ని సవరించ బొమని స్వయంగా ప్రకటించారు, 1/70 చట్టం రద్దు చేసే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదని వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటనపై స్పందించిన సిపిఎం నాయకులు ఎస్. సూరిబాబు స్పందిస్తూగిరిజన హక్కులు చట్టాల పరిరక్షణ బాధ్యత పాలకులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని అఖిలపక్ష నాయకులు గిరిజనులు అంతా సంతోషంగా ఆహ్వానిస్తున్నామని అదేవిధంగా ముఖ్యమంత్రి స్పందన పై హర్షం వ్యక్తం చేస్తున్నామని ప్రకటించారు.

# ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి విజయ్ గౌరీ ని గెలిపించుకుందాం

## సిఐటియు నేత అప్పలనాయుడు




**కొయ్యూరు. అస్త్రం ప్రతినిధి :** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖపట్నం విజయనగరం శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం యుటిఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరీ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు అప్పలనాయుడు కోరారు. బుధవారం మండలంలోని నడింపాలెం, పెదమాకరం, శరబన్నపాలెం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిశారు.ఎన్నికల్లో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ బలపర్చిన పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరీ మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అభ్యర్థి నమూనా కరపత్రం ఇచ్చి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాడే వారిని గెలిపించాలని, ఉద్యమాలు పనిచేసే నివారణ గెలిపిస్తే మన సమస్యలపై నికరంగా పోరాటం చేస్తారని అన్నారు మన అందరి తరపున నికరంగా నిలబడ్డారంటే అది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే అన్నారు. శాసన మండల్లో మన సమస్యలపై గళం ఎత్తే వారు, మన పోరాటాలకు అండగా నిలబడే వారు, మన కష్టసుఖాల్లో పాలుపంచుకునే వారు, అన్ని సమస్యల పైన పట్టించుకునేవారు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే కాబట్టి యుటిఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి ఉపాధ్యాయులందరికీ విజ్ఞప్తి చేశారు.

# జిసిసి డిపోను, ఎఫ్ పి షాపులను తనిఖీ చేసిన జేసీ





**పాడేరు,అస్త్రం ప్రతినిధి :** పాడేరు మండలంలోని జి సి సి డిఆర్ డిపోను, కిండంగి ఎఫ్ పి షాపును ఐటీడీఏ ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిత్యవసర సరుకులు నిల్వలను, బియ్యం నిల్వలను పరిశీలించారు. ఆయిల్ ఇతర నిత్యవసర వస్తువుల గడువు తేదీలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి గోడౌన్ ఇంచార్జ్ సంతకాలు లేనందున అసంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం కిండంగి చౌక ధరల దుకాణం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. సకాలంలో రేషన్ అందుతుంది, లేనిది ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎండియు ద్వారా ఎం డి యు ద్వారా సరఫరా చేస్తున్న నిత్యవసర వస్తువులను పరిశీలించారు. కందిపప్పు సరఫరా తక్కువగా ఉండటంపై ప్రశ్నించారు. రాజ్మా సరఫరా ఎక్కువగా ఉన్నప్పుడు, కందిపప్పు తక్కువ అమ్మకాలు జరుగుతున్నందున సరఫరా తగ్గించినట్లు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ బి. గణేష్ వివరించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ బి .గణేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నల్లన్న, స్థానిక విఆర్ఓ పాల్గొన్నారు.

# 1/70 చట్టంపై ముఖ్యమంత్రి హామీ హర్షనీయం

**ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి :** ఇటీవల ఏజెన్సీ ప్రాంతంలో దుమారం రేపిన 1/70 చట్టం పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. గిరిజన చట్టాలపై హక్కులపై అపారమైన అనుభవం గౌరవం తెలుగుదేశం పార్టీకి ఉందని, వాటిని పగడ్బందీగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. భారతదేశంలో గిరిజనుల హక్కులు చట్టాలపై స్పష్టమైన అవగాహన ఉన్న నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని ముంచంగిపుట్టు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు స్పష్టం చేశారు. గిరిజనుల పక్షాన నిలబడి వారి అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తున్న నాయకులురాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడన్నారు. గిరిజనుల సమస్యపై కొన్ని గంటల్లో స్పందించిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని గిరిజనులపై ప్రేమ అభిమానం గౌరవం ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. వైయస్సార్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో జీవో నెంబర్ 3 రద్దు చేయబడితే ఆరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక్క మాట మాట్లాడలేదు. వారి పార్టీలో గెలిచిన గిరిజన ఎమ్మెల్యేలు మాట్లాడలేదు. అది ద్రోహం కాదా? అని తెలుగుదేశం పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. వైయస్సార్ పార్టీ అబద్ధాలు చెప్పి గిరిజనుల మధ్యన చిచ్చుపెట్టి వివాదాలు సృష్టిస్తోందని, లేనిపోని వ్యాఖ్యలు చేయడం తగదని వారు సూచించారు. ఉద్యమం అంటే మాకు గౌరవం ఉందని ఉద్యమాన్ని గౌరవిస్తామని వారు తెలియజేశారు. సమస్య పరిష్కారం కాకపోతే పార్టీలకు అతీతంగా మేము పోరాడతామని వారు స్పష్టం చేశారు. వైయస్సార్ పార్టీ ద్వారా గెలిచిన ఎమ్మెల్యేలు ఆంధ్ర రాష్ట్ర అసెంబ్లీలో పోరాడాలని వారు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గిరిజన పక్షపాతి నిరంతరం గిరిజన



అభివృద్ధి అభ్యున్నతిని కోరుకునే నాయకులని వారు స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతం ప్రజానీకం ఏ ఒక్కరూ కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఆధైర్య పడవద్దని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు, మాజీ మండల అధ్యక్షులు నీలకంఠం పాత్రో, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కిముడు రామదాసు, గొల్లూరి రఘునాథ్, యూనిట్ ఇంచార్జ్ కూడా సుబ్రహ్మణ్యం, కొచ్చో రామదాసు, బూత్ ఇన్చార్జ్ పెనుమాల చిరంజీవి, పూజారి గురుమూర్తి, బూత్ ఇన్చార్జ్ చెండా గోపాల్, వెంగడ సదానందం, గొల్లూరి దశరధి, బిసోయి కొమ్ములు పాల్గొన్నారు.

# నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా అధికారులు ఆకస్మిక పర్యటన

**జర్రిల పాఠశాల వార్డెన్ ను సస్పెన్షన్,ఉపాధ్యాయులకు సోకాజ్**

**పిల్లలతో భోజనం చేసిన కలెక్టర్.**


**మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఐపీఎస్ ఐఏఎస్ ల తొలిసారి పర్యటన.**

**జీ.కే.వీధి అస్త్రం ప్రతినిధి:** అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, చింతపల్లి ఏ ఎస్ పి నవ జ్యోతి మిశ్రా తో కలిసి జీ.కే వీధి మండలంలో బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా జర్రెల చేరుకున్న ఆయన అక్కడి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ వసతి గృహాన్నిసందర్శించారు.ఉపాధ్యాయులు,విద్యార్థులతో మాట్లాడి వసతి గృహ పాఠశాలలో సమస్యలు అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్య అందుతున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.భవిష్యత్తులో ఏమి అవ్వాలని లక్ష్యంగా ఎంచుకున్నారని విద్యార్థులను ఆయన ప్రశ్నించారు. అనంతరం విద్యార్థులతో సహ పంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆ ప్రాంత ఆదర్శ రైతు అడపా విష్ణుమూర్తి ని కాఫీ సాగు,మార్కెటింగ్ తీరు తెన్నులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్థానిక ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులను తరగతుల వారీగా వారు నేర్చుకున్న, అందుతున్న విద్య పై ప్రశ్నించి ఆశించిన రీతిలో విద్యాబోధన జరగకుంటే చర్యలు ఉంటాయని ఉపాధ్యాయులను హెచ్చరించారు.అదే క్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన అక్కడ వైద్యులు,వైద్య సిబ్బందితో మాట్లాడారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ఎప్పటికప్పుడు మందుల నిల్వలు



అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులకు సూచించారు.పి హెచ్ సి లోని మందుల నిల్వ గది,వార్డు ను పరిశీలించి,రోగులకు మాట్లాడారు.అనంతరం వైద్యాధికారులతో ఆయన మాట్లాడారు.ఈ పర్యటనలో జీకే వీధి మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు, ఈవోపీఆర్డి పాపారావు లతోపాటు అన్ని శాఖల అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# కొయ్యూరు లో రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి



**కొయ్యూరు అవసరం ప్రతినిధి:** కొయ్యూరు మండలం నడింపాలెం గ్రామ సమీపంలోని వంతెన వద్ద జరిగిన ప్రమాదం లో వ్యక్తి మృతి చెందాడు.గర్నెల్ల పాలెం కి చెందిన చెదల పెద్దబ్బాయి ట్రాక్టర్ పై వెళుతుండగా వంతెన పై అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదం లో పెద్దబ్బాయి అక్కడికి అక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కొయ్యూరు ఎస్సై పి. కిషోర్ వర్మ సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితి నీ సమీక్షించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జర్రెల ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్ సస్పెన్షన్ వేటు

## పలువురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీస్

**జీ.కే వీధి ఫిబ్రవరి 12 (అస్త్రం న్యూస్) :-** అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ జీ కే వీధి మండలం లో బుధవారం ఆకస్మికంగా పర్యటించారు..ఈ సందర్భంగా జెర్రెల గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఆయన వసతి గృహ నిర్వహకునిపై విద్యార్థులు పిర్యాదులు చేయడంతో

వసతిగృహ అధికారి (డిప్యూటీ వార్డెన్) శెట్టి చంద్రశేఖర్ ను సస్పెండ్ చేయడంతో పాటు పాఠశాలలో పలువురు ఉపాధ్యాయులకు షోకాస్ నోటీస్ లు జారీ చేశారు.



# పీసా చట్టంపై ప్రజాప్రతినిధులకు శిక్షణ తరగతులు



**జీ.కే.వీధి అస్త్రం ప్రతినిధి:** మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 13 నుండి 15 వరకు పిసా కమిటీలుగా ఎన్నికోబడిన చైర్మన్,కార్యదర్శులు, శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ శిక్షణా తరగతులుఎంపీటీసీ,సర్పంచులు,ఎంపీపీ జడ్పీటిసి 9మంది లైన్ డిపార్ట్మెంట్ 13న శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని ఈనెల 14,15 న సచివాలయాల వార్డు మెంబర్లు సచివాలయం సిబ్బందికి శిక్షణ జరుగుతుందని 17 నుండి 22 వరకు ఎస్ హెచ్ జి గ్రూపుల అందరికీ పిసా చట్టంపై,ఫారెస్ట్ రేంజ్,పిసా గ్రామసభలపై శిక్షణ తరగతులు ఉంటాయని అందరూ హాజరు కావలసిందిగా ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# కూటమి ఆదివాసీ నాయకులు స్పందించేది ఇప్పుడా?:ఆదివాసీ పార్టీ



**జీ.కే వీధి అస్త్రం ప్రతినిధి :** కూటమి ఆదివాసీ నాయకులు స్పందించేది ఇప్పుడా అని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ప్రశ్నించారు.కూటమిలో భాగస్వాములైనా తెదేపా, జనసేన,బిజెపి ఆదివాసీ నాయకులు గత నెల 27నుండి 1/70 చట్టం మీద ఎటువంటి ప్రకటన చేసేందుకు ముందుకు రాలేదని,నిజానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి నోటి దురద ఎక్కువని అందరికీ తెలిసిన విషయమే,జనవరి 27 న విశాఖపట్నం లో అయ్యన్న మాట్లాడిన తర్వాత కూటమి ఆదివాసీ నాయకులుగా గట్టిగా స్పందించవచ్చు,గిరిజన సంక్షేమ శాఖ మంత్రిసంధ్యరాణి,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించే వరకు కూటమిలో ఉన్న ఒక్క నాయకుడు స్పందించలేదంటే వీరు రాజకీయాల్లో ఎందుకు ఉన్నట్లు,రాజకీయాల్లో ఉన్నప్పుడు తన,మన భేదం లేకుండా పనిచేయాలని,నిజానికి అయ్యన్న పాత్రుడు వ్యక్తిగతంగా మా కుటుంబానికి గత 40 ఏళ్లుగా బాగా తెలుసు,అయినా ఆదివాసీగా నేను స్పందించాను.కూటమి ఆదివాసీ నాయకులకుఆదివాసేతరులనుండి వ్యక్తిగతంగాఅవమానం,వ్యక్తిగత నష్టం జరిగితే ఇలాగే భరిస్తారా,జాతిముఖ్యం,పార్టీ,పదవులు కాదు.రాజకీయాల్లోకి వచ్చింది జాతిని రక్షించుకోవడానికా లేదా ఆ పేరుతో సంపాదించుకోవడానికా, జాతిని తాకట్టు పెట్టేసిన మీరు మారు మాట్లాడకుండా ఉంటారేమో,తరం మారింది మీరు మారండి లేదంటే అదో గతేనని తీవ్రంగా హెచ్చరించారు.



## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల గుర్తింపు

**దేవీపట్నం.అస్త్రం ప్రతినిధి:** లీగల్ సెల్ ఆధ్వర్యంలో వికలాంగుల గుర్తింపు కార్యక్రమాన్ని మండలంలో నిర్వహిస్తున్నారు.జిల్లాలీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ తెల్లం శేఖర్ మాట్లాడుతూఅల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండలం, ఇందుకూరు పేట గ్రామపంచాయతీలో ఇందుకూరు గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్స్ ఆధ్వర్యంలో దివ్యాంగులను గుర్తించేందుకు ఇంటింటికి వెళ్లి పరిశీలించడం జరుగుతుందన్నారు.ఇందుకూరుపేట గ్రామంలో రౌతు నాగ వెంకట సాయి దుర్గ (మూగ),శారపు రామలక్ష్మి (మూగ) ఇందుకూరు గ్రామంలో పరదా వెంకటేశ్వరులు కు (సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి),చవలం చిన్నప్ప దొర కుమార్తె చవలం నవ్యశ్రీ (చికెన్ సెల్ ఎనీమియా వ్యాధి) ఉన్నట్టు గుర్తించమన్నారు. అలాగే యూపీఐ సెషన్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథార్టీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్స్, కారం రామన్న దొర,యలగాడ నాగేశ్వరరావు,బి.చక్రి, ఏఎన్ఎం కారం సత్యవతి,ఏఎన్ఎం డి.మంజులరెడ్డి,హెల్త్ అసిస్టెంట్ ఆర్.శ్రీను,అంగన్వాడి టీచర్ శారపు లక్ష్మి కుమారి,ఆశ వర్కర్ రత్నం, అంగన్వాడి హెల్పర్(ఆయా) జయ పాల్గొన్నారు.

## అంగన్వాడీలలో మెనూ పక్కాగా అమలు చేయండి

- పోషకాహార లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ
- ఇన్చార్జి పి ఓ జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ



**పాడేరు అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** పోషకాహార లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పోషకాహారం అందించాలని ఐటిడి ఏ ఇన్చార్జి పి. ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ ఆదేశించారు. బుధవారం ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో 11 మండలాల సిడిపి ఓలతో అంగన్వాడీ సేవలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అంగన్వాడీ లలో మెనూ సక్రమంగా అమలు చేయాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యావసర సరుకులకు సకాలంలో ఇండెంటు పెట్టాలన్నారు. టేక్ హెూం రేషన్ గర్భవతులు బాలింతలు సక్రమంగా వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అంగన్వాడీలకు సరఫరా చేస్తున్న పాలు, గుడ్లు నాణ్యతలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. ఏ పంచాయతీలలో పోషకాహార లోపం ఉన్న పిల్లలు ఎక్కువగా ఉన్నారని అడిగి తెలుసు కున్నారు. చిన్నారుల హాజరు, డేటా ఎంట్రీ సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదలను పర్యవేక్షించాలని అన్నారు.కిషోర వికాసం, సఖీ గ్రూపుల ఏర్పాటుపై ఆరా తీసారు. బాల్య వివాహాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట పోలీస్ సహకారం తీసుకోవాలని చెప్పారు.ఈ సమావేశంలో ఐసిడిఎస్ పి.డి. ఎన్. సూర్యలక్ష్మి, 11 మండలాల సిడిపిఓలు, పాల్గొన్నారు.

## అందుబాటులోకొచ్చిన ఆయుర్వేద వైద్య సేవలు

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల గత కొంతకాలంగా మూతపడింది.గత నెలలో ఆయుష్ డిపార్ట్మెంట్ ఆయుర్వేద వైద్యరాలు జి.గ్రీష్మను నియమించడంతో ప్రస్తుతం ఆయుర్వేద వైద్య సేవలు,మండల ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి.ఆయుర్వేద వైద్యం ద్వారా అన్ని రకాల వ్యాధులును నయం చేసుకోవచ్చని డాక్టర్ గ్రీష్మ అన్నారు.పాత ఎంపీడీవో భవనంలో ఆయుర్వేద వైద్యశాల నిర్వహిస్తున్నారు.ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# మద్యం షాపులను తలపిస్తున్న బెల్ట్ షాపులు!!!

### గుడి బడి బేధం లేకుండా బెల్ట్ ల నిర్వహణ ???
### మందు షాపులను తలపిస్తున్న దాబాలు???
### చోద్యం చూస్తున్న అధికారులు!!!
### చెలరేగిపోతున్న మద్యం వ్యాపారులు!!!!







**చోడవరం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులు మద్యం షాపులను తలపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గుడి బడి బేధం లేకుండా ఎక్కడబడితే అక్కడ బెల్ట్ షాపులు నిర్వహించడమే కాకుండా మద్యం షాపులను తలపించే విధంగా బెల్ట్ షాపులు నిర్వహించడం గమనార్హం. అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని ప్రధాన మద్యం దుకాణాలకు అనుబంధంగా గల గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. కొన్ని గ్రామాల్లో తాగేందుకు టీ దొరుకుతుందో లేదో తెలియదు గాని మద్యం మాత్రం పుష్కలంగా దొరుకుతున్నాయని అభిప్రాయాలు లేకపోలేదు. చిన్న గ్రామం పెద్ద గ్రామం, గుడి బడి, గ్రామ సావిడి అన్న బేధం లేకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో గ్రామంలోని మహిళలు చిన్నపిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్న సంఘటనలు లేకపోలేదు. ఇదే కాకుండా దాబాల్లో మద్యం ఏరులై పారుతుందనక తప్పదు. దాబాల్లో మద్యం సేవించరాదు విక్రయించరాదు అనే నిబంధనలు గాలికి వదిలి నిర్వాహకులు అధికారులకు మామూల్లు అందజేస్తూ తమ కార్యక్రమాలు యధావిదంగా కొనసాగిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. కొన్నిచోట్ల పాత్రికేయుల కలాలను సైతం కదలనీయకుండా కట్టిపడేస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. ఇంత జరుగుతున్న సంబంధిత పోలీస్ ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం లో గల ఆంతర్యం అంత చిక్కడం లేదనే అభిప్రాయాలు లేకపోలేదు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడంతో కూలీ నాలి చేసుకుని వచ్చిన వారు సైతం బెల్ట్ సబ్బుల వద్దకు వెళ్లి పోటుగా మద్యం సేవించి తమ సంపాదన అంతా మధ్యానికే ధారపోస్తున్నారని దీనివల్ల ఆ కుటుంబాలు గుల్ల అవుతున్నాయని దగ్గరలో మద్యం దొరకకపోతే కూలి నాలి చేసిన వారు మద్యం షాపులకు వెళ్లలేక మద్యం తాగేవారు కాదని, బెల్ట్ షాపులో పుణ్యమా అని సామాన్య మధ్యతరగతి కుటుంబీకులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. సంక్రాంతి అనంతరం అనకాపల్లి జిల్లాలోని పలు మండలాల్లో తీర్థాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం. ఈ తీర్థాల పుణ్యమా అంటూ బెల్ట్ నిర్వహకులకు క్షణం తీరిక లేకుండా వ్యాపారం కొనసాగుతుందంటే ఈ ప్రాంతంలో మద్యం విక్రయాలు మద్యం బెల్టు షాపులు ఏ విధంగా జరుగుతున్నాయో ఇట్టే అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్ట్ షాపులపై, దాబాలపై దాడులు నిర్వహించి ప్రభుత్వాన్నిబంధనలను అమలుపరిచి గ్రామాల్లో గొడవలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

ఈ సంఘటనపై చోడవరం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పాపు నాయుడిని ఫోన్లో సంప్రదించగా ఎక్కడ బెల్టులు నిర్వహించిన ఉపేక్షించేది లేదని, తమకు సమాచారం అందిన వెంటనే దాడులు జరిపి కేసులు నమోదు చేస్తున్నామని, అదే కాకుండా దాబాల నిర్వాహకులకు సైతం ఆదేశించడం జరిగిందని, దాబాల నిర్వాహకులు మద్యం విక్రయిస్తున్నట్లు ఎక్కడ తమ దృష్టికి రాలేదని. దాబాల్లో మద్యం సేవాంచకుండా చూడాలని నిర్వాహకులకు ఆదేశించడం జరిగిందన్నారు. ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే తమకు సమాచారం అందించవచ్చు అని, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు.

# ఆర్టీసీ కి తొమ్మిది కోట్లు జరిమానా !

- మృతి చెందిన మహిళ కుటుంబానికి చెల్లించాలంటూ ఆదేశించిన సుప్రీంకోర్టు



**తూర్పుగోదావరి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి చెందగా,బాధిత కుటుంబానికి రూ. 9 కోట్లు చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.2009 జూన్ 13న కారులో అన్నవరం నుంచి రాజమహేంద్రవరం వెళుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొంది.రూ. 9 కోట్ల పరిహారం ఇప్పించాలని సికింద్రాబాద్ మోటార్ యాక్సిడెంట్స్ ట్రైబ్యునల్లో మహిళ భర్త కేసు వేశారు. 8.05 కోట్ల పరిహారం చెల్లించాలని 2014లో తీర్పునిచ్చారు. ఆర్టీసీ యాజమాన్యం తీర్పును వ్యతిరేకిస్తూ హైకోర్టులో సవాలు చేసింది. దీంతో ఆర్టీసీ యాజమాన్యంకు రూ. 5.75 కోట్లకు తగ్గించి తెలంగాణ హైకోర్టు తీర్పు చెప్పింది.హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో బాధిత మహిళ భర్త సవాలు చేయగాఆయనకు అనుకూలంగా సుప్రీం ధర్మాసనం తీర్పు చెప్పింది.బస్సు ఢీకొనడంతో మృతి చెందిన మహిళ కుటుంబానికి 9 కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఏపీఎస్ ఆర్టీసీని సుప్రీంకోర్టు ఆదేశించింది.ఈ కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.లక్ష్మి నాగళ్ల అనే మహిళ అమెరికాలో ఉద్యోగం చేస్తున్నారు. స్వదేశం వచ్చిన ఆమె 2009 జూన్ 13న భర్త, ఇద్దరు కుమార్తెలతో కలిసి కారులో అన్నవరం నుంచి రాజమహేంద్రవరం వెళుతుండగా ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో లక్ష్మి మృతి చెందారు. ఈ నేపథ్యంలో తన భార్య మృతికి కారణమైన ఆర్టీసీ నుంచి రూ. 9 కోట్ల పరిహారం ఇప్పించాలని మృతురాలి భర్త శ్యాంప్రసాద్ నాగళ్ల సికింద్రాబాద్ మోటార్ యాక్సిడెంట్స్ ట్రైబ్యునల్లో కేసు వేశారు.వాదనలు విన్న ట్రైబ్యునల్ రూ. 8.05 కోట్ల పరిహారం చెల్లించాలని 2014లో ఆర్టీసీని ఆదేశించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ ఆర్టీసీ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. విచారించిన న్యాయస్థానం పరిహారాన్ని రూ. 5.75 కోట్లకు తగ్గించి తీర్పు చెప్పింది. అయితే, ఈ తీర్పును మృతురాలి భర్త సుప్రీంకోర్టులో సవాలు చేశారు.తన భార్య అమెరికాలో కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ చేసి, అక్కడ శాశ్వత నివాసిగా ఉందని, నెలకు రూ. 11,600 డాలర్లు సంపాదిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఆమె మరణానికి కారణమైన ఆర్టీసీ నుంచి రూ. 9 కోట్ల పరిహారం ఇప్పించాలని కోరారు. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన సుప్రీం ధర్మాసనం మంగళవారం ఈ కేసును విచారించింది. బాధిత కుటుంబానికి అనుకూలంగా తీర్పు చెప్పింది. లక్ష్మి కుటుంబానికి రూ. 9,64,52,220 చెల్లించాలని ఏపీఎస్ ఆర్టీసీని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# ప్రసూతి, శిశు మరణలు సంభవిస్తే కఠిన చర్యలు

### ప్రసూతి కేసులను ఇతర ఆసుపత్రి లకు రిఫర్ చేయవద్దు
### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** ఇక నుంచీ జిల్లాలో ఒక్క ప్రసూతి, శిశు మరణలు సంభవించినా, ప్రసూతి కేసులను ఇతర ఆసుపత్రి లకు రిఫర్ చేసిన సంబంధిత అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ హెచ్చరించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి ప్రసూతి, ప్రసూతి మరియు శిశు మరణాల కమిటీ సమావేశం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. జూలై నుండి డిసెంబర్ వరకు జిల్లాలో ప్రసూతి తల్లుల మారణాలు, నవజాత శిశు మరణాలు సంభవించగా, వాటిపై కలెక్టర్ సమీక్షించారు. ఆయా మరణాలకు కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ, ఇకనుంచి జిల్లాలో ఒక్క ప్రసూతి, శిశు మరణం కూడా సంభవించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. సిబ్బంది నిర్లక్ష్యాన్ని విడనాడాలని, మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. మరణాల తరువాత సమీక్షించడం కంటే, వాటిని సంభవించకుండా అరికట్టడమే మనకు అత్యంత ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు. ప్రయివేటు ఆసుపత్రి వాళ్ళు చికిత్స చేయగల సమర్ధ్యం ఉంటేనే చికిత్స చెయ్యలన్నారు. లేని యెడల వెంటనే చికిత్స లభించే ఆసుపత్రి లకుతరలించాలన్నారు. వైద్యారోగ్య సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా, ఏమరుపాటుగా ఉన్నా ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చంచారు.ఇంత యంత్రాంగం ఉండికూడా మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, అంగన్‌వాడీలు ఉండికూడా ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. జరుగుతున్న మరణాల్లో 90శాతం వరకు అరికట్టదగినవేనని ఆమె స్పష్టం చేశారు. ఇకనుంచీ ఎక్కడైనా ప్రసూతి, శిశు మరణం సంభవిస్తే, సంబంధిత అధికారులు, సిబ్బందిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోనని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో డి.ఎం.అండ్. హెచ్.ఒ.డాక్టర్ పి రవి కుమార్, డి.సి.హెచ్.ఎస్ డా.ఎస్. శ్రీనివాస రావు, డి.ఐ.ఓ డా, చంద్ర శేఖర్, డి.పి .హెచ్.ఎన్.ఓ.నాగమణి, ఎన్ టి ఆర్ ఆసుపత్రి డాక్టర్లు, సి .హెచ్.సి, పి.హెచ్.సి., మెడికల్ ఆఫీసర్లు, ఎ.ఎన్ .ఎమ్.లు, ఆశ వర్కర్లు,

## బాధ్యతలు స్వీకరించిన అలమండ సర్పంచ్



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** దేవరాపల్లి మండలం ఎం. అలమండ గ్రామ పంచాయతీ సర్పంచ్ దాడి జగన్నాథరావు (జగన్) ను ఇటీవల జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మూడు నెలలు సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయమై సర్పంచ్ జగన్ హైకోర్టును ఆశ్రయించడంతో ఈ సస్పెండ్ పై కోర్టు స్టే విధించింది. సర్పంచ్ వెంటనే బాధ్యతలు తీసుకోవాలని డీపీవో నుంచి ఆదేశాలు రావడంతో బుధవారం బాధ్యతలు స్వీకరించినట్లు జగన్ తెలిపారు.

## ఎస్సీ ఏబీసీడీలు వర్గీకరణ రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకొని వెంటనే అమలు చేయాలి



**చోడవరం అస్త్రం ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకొని ఎస్సి ఏబిసిడిల వర్గీకరణ చేయాలని అనకాపల్లి జిల్లా ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు యలక మల్లిబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని కోరారు. బుధవారం చోడవరంలో జరిగిన ఎమ్మార్పిఎస్ ఎంఈఎఫ్, ఎంఎస్పి,కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వారీగా ఒక యూనిట్ వర్గీకరణ చేస్తానని ముఖ్యమంత్రి అన్నారు కానీ అలా చేసినట్లయితే రాష్ట్రంలో రెండు మూడు జిల్లాలు తప్ప మిగతా జిల్లాలో ఉన్నటువంటి మాదిగ ఉపకలాల వారందరికీ అన్యాయం జరుగుతుందని ఆవేద వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కమిషన్ రిపోర్టు ద్వారా చేసే ఎస్సీ ఏ బి సి డి ల వర్గీకరణను రాష్ట్రంలో మాదిగ, ఉపకలాలు, అలాగే మాలలు అలాగే ఇతర అనుబంధ సంఘాల కులాల వారికి న్యాయ బద్ధంగా ఏబిసిడి వర్గీకరణ చేసి రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ పరంగా అన్ని రకాలుగా నష్టపోయాం కాబట్టి మాకు ఏడు శాతం రిజర్వేషన్ వర్గీకరణలో కేటాయించాలని కోరారు. ఈ విషయమై మందకృష్ణ మాదిగ సరియైన నిర్ణయం తీసుకొని ముఖ్యమంత్రి తో మాట్లాడి త్వరగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేయాలని ఏ బీసీడి లు వర్గీకరణ చేసిన తర్వాతే రాష్ట్రంలోనూ ఉద్యోగ నియమకాలు చేయాలని, అన్ని ఉద్యోగ నియమాకాల నోటిఫికేషన్ల ఎస్సీ ఏబీసీడీలు వర్గీకరణ తర్వాతే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షుడు ఏలుచూరి ఘటిలు,ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి కొల్లి చిన్న అప్పారావు, కోశాధికారి చెవ్వేటి అప్పారావు ఎం ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాసరావు ఎమ్మార్పిఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు గొట్టివాడ సామ్రాట్ కుమార్, సీనియర్ ఎం ఇ ఎఫ్ నాయకులు ఖండేల వెంకటరావు మాస్టారు, బుచ్చియ్య పేట మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు కోరుమిల్లి మారాజు పాల్గొన్నారు.

## పేరా బత్తులను గెలిపించండి



**దేవీపట్నం.అస్త్రం ప్రతినిధి.:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవిపట్నం మండలం లో గ్రాడ్యుయేట్స్ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖరం ఎమ్మెల్సీ ఇందుకూరు గ్రామంలో కరపత్రాలు ఇచ్చి తమ ఆమ్యూల్యమైన ఓటును రాజశేఖరంకి ఒకటొవ ప్రధాన్య ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్ రావు,మాంద్రు మధుసూదన్ రావు, కష్టడ్ ఇంచార్జ్ మాగపు బాబురావు,కారం పోశమ్మ, కొమరం రామకృష్ణ, మట్టా మెహర్ బాబా,మాజీ ఎంపీటీసీ ముచ్చు చిన్ని, ఇందుకూరు మాజీ సర్పంచ్ కందికొండ గౌరిశ్వరి, ముచ్చు త్రిమూర్తులు, గోళ్ళ చంటిబాబు, జొన్నల నాన్న,జనసేన మండల అధ్యక్షుడు చారపు వెంకటరాయుడు, ప్రధానకార్యదర్శి కొమరం దొరబాబు, మీడియా కోఆర్డినేటర్ కారం దుర్గాప్రసాద్,మడకం దుర్గ సారపు రమేష్ పాల్గొన్నారు.

## మండల సమాఖ్య సమావేశం



**విజయనగరం అస్త్రం జిల్లా ఇంచార్జ్ :** విజయనగరం జిల్లా చీపురుపల్లిలో మండల సమాఖ్య సమావేశం సమాఖ్య కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎపీడి కె సావిత్రి, ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ , ఏరియా కోఆర్డినేటర్ బి బంగారమ్మ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎపీడి మాట్లాడుతూ సమావేశంకు హాజరు అయిన అధ్యక్షులు వివరాలను గ్రామసంఘం వారీగా అడిగి, తప్పనిసరిగా అన్ని గ్రామ సంఘాల నుండి అధ్యక్షులు, మండల సమాఖ్య సమావేశం నకు హాజరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఐ బి విషయాలు మెరుగు పర్చుకోవాలని ఆదేశించారు. ప్రోగ్రాం మేనేజర్ ( బ్యాంకు లింకేజీ ) రత్నాకర్ మాట్లాడుతూ అంతర్గత అప్పులు ఇప్పించడం, సంంఘ నిధి పెంచుకోవడం, మోడల్ ఎస్హెచ్జిలు తయారు చేయడం, ఎస్హెచ్జిల పంచసూత్రాలు పాటించడంపైన అవగాహన కల్పించారు. విమెన్ ఎల్ఈడి పైన, డిజిటల్ ఎంసిపీ ద్వారా బ్యాంకుల నుండి అప్పులు ఇవ్వడం గుర్చి వివరించారు. సీసీలు, ఎపీఎం ఎన్ అప్పలనాయుడు, మండల సమాఖ్య అధ్యక్షులు ఎం నాగమణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 30 ఏళ్ళుగా ఉద్యమ పాటై.. సాగుతున్న ప్రజా గాయకుడు





**దోపిడి పై ఎక్కు పెట్టిన పాట**

**జర్నలిజంలో తనదైనా ముద్ర**

**అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ముందడుగు**

**కాటపల్లి నోట.. ఎన్నో ఆణిముత్యాల పాటలు**

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** ఆ..గొంతు కోయిల రాగం, ఆ..గొంతు ఉద్యమ గానం, ఆ..గొంతు పల్లె పాటల ప్రవాహం, ఆయనే మన కాటపల్లి అప్పారావు. అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో నిరుపేద కుటుంబం కాటపల్లి సన్నిబాబు, లక్ష్మి దంపతులకు 1974లో అప్పారావు జన్మించారు. రాష్ట్ర దళిత మహసభ ఉద్యమ పిలుపుతో అప్పటి ఉత్తరాంధ్ర జిల్లా నాయకులు పాల్తేటి పెంటారావు, పోట్నూరి ఈశ్వరరావు, రిక్కి నారాయణ రావు, గొల్ల రామమూర్తి ప్రేరణతో కుల నిర్మూలన పోరాటంలో ముందుకు సాగారు. తాను పుట్టిన గ్రామంలోను దేవరాపల్లి మండలంలోని అనేక గ్రామాలలో కుల వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమించాడు. 1999లో ప్రజాశక్తి విలేకరిగా చేరి అనేక ప్రధాన దినపత్రికల్లో పనిచేస్తూ ప్రజా సమస్యల వెలికితీస్తూ, అవినీతి అన్యాయాలను ఎదిరిస్తూ జర్నలిజంలో తనదైన ముద్ర వేశారు. అటు జర్నలిజాన్ని, ఇటు ఉద్యమ పంథాను కొనసాగిస్తూనే ఉన్నారు. చుండూరు, కారంచేడు. లక్ష్మిపేట, దేవరాపల్లి ఉద్యమంలో ఉద్యమ పాటై గొంతెత్తాడు. డా,,కత్తి పద్మారావు పిలుపు నందుకొని ఊరూర ఉద్యమ పాటై సాగాడు. పాడనా నీమాట పాటగా ...ఎదలోని ఆశయాలు నిండుగా., వందనమో వందనమమ్మ.., నాచెల్లెల స్వర్ణమ్మ., ఎందరో పుట్టారు మహనీయులు..అందరూ కాలేరు దీన భాందవులు.., చూడ చక్కాని తల్లి.. చక్కల్లో జాబెల్లి.., అన్నన్న వినరో రన్న దళితుల నెత్తుటి గాథలను ఇలా అనేక పాటలు అప్పారావు గొంతునుండే వినాలి. గద్దర్, మాష్టార్జీ, వంగపండు, గోరేటి వెంకన్న, జయరాజులతో ఎన్నో వేదిక లు పంచుకున్నారు. ఉద్యమ పాటలతో పాటు సినిమా గీతాలు కూడా అద్భుతంగా అలాపిస్తారు. 2005లో దళిత బహుజన శ్రామిక యూనియన్ లో మండల కార్యదర్శిగా పనిచేసి అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ఉద్యమించారు. అక్షర విజయం, సారా నిషేదం అనేక సామాజిక ఉద్యమంలో పాల్గొన్నారు. నేటికీ తన గళాన్ని, కలాన్ని కొనసాగిస్తేనే ఉన్నాడు. ప్రస్తుతం దళిత కళా మండలిలో చురుకైన పాత్ర పోషిస్తున్నాడు. ప్రజా గాయకుడు పాటల తూటా ఆతవ ఉదయభాస్కర్ స్థాపించిన బహుజన కళామండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగాను అనకాపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులుగాను, దేవరాపల్లి మండల అంబేద్కర్ ఆశయ సాధన సమితి అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఇలాంటి గాయకులను పాలకులు, ప్రజలు గుర్తించి ప్రోత్సాహం అందిస్తే ఉత్తరాంధ్ర పాటకు జీవం పోసినట్టే..!

# ఘనంగా ముగిసిన దేవి (తీర్థ) మహోత్సవాలు

- రసవత్తరంగా సాగిన ఎడ్ల పరుగు ప్రదర్శన
- పలు వీధుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు
- అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి
- దేవరాపల్లికి పోటెత్తిన జనం





**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండల కేంద్రం దేవరాపల్లిలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న శ్రీ ఉమామహేశ్వరి దేవి (తీర్థ) కళ్యాణ మహోత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. ఈ నెల 8న భీష్మ ఏకాదశి రోజు నుంచి ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఐదు రోజులు దేవి ఆలయంలో దూప, దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు ఆధ్వర్యంలో తీర్థ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. మధ్యాహ్నం రెండు గంటల నుంచి గ్రామ శివారులో జిల్లాస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలు రసవత్రంగా సాగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన పదిమంది విజేతలకు రూ. 20 వేలు, రూ. 18 వేలు, రూ. 16 వేలు, రూ. 14 వేలు, రూ. 12 వేలు, రూ. 10 వేలు, రూ. 8 వేలు, రూ. 6 వేలు, రూ. 4 వేలు, రూ. 2 వేలు చొప్పున నగదు బహుమతులను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా అందజేశారు. ఉత్సవాలను పురస్కరించుకొని దేవరాపల్లిలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద, పాత బస్టాండ్ ఇట్లా వారి కాంప్లెక్స్ వద్ద, అంబేద్కర్ కాలనీ సమీపంలోని శ్రీ సన్యాసమ్మ ఆలయం వద్ద , మొండి వీధి వద్ద, శ్రీకృష్ణ కోవెల వద్ద 'డాన్స్ బేబీ డాన్స్' కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలకు భారీ లైటింగ్ తో పాటు భారీ మందుగుండు సామాగ్రి, కోలాటాలు, తప్పిడిగుళ్ళు, మంగళ వాయిద్యాలతో అమ్మవారి ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. చివరి రోజు భారీ సంఖ్యలో భక్తులు, బంధువులు, పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలి రావడంతో దేవరాపల్లి రద్దీగా మారింది. ఉత్సవాలు ముగింపు సందర్భంగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై టి. మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పివిజి కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, టిడిపి సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు, ఎంపీ సీఎం రమేష్ సోదరుడు సురేష్ నాయుడు, రైవాడ ప్రాజెక్ట్ ఛైర్మన్ పోతల పాత్రు నాయుడు, మండల టిడిపి అధ్యక్ష,కార్యదర్శులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, చరకాన సూర్యనారాయణ, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తినాయుడు, ఆవుగడ్డ రామ్మూర్తి నాయుడు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, పెద్దాడ వెంకటరమణ, సోమిరెడ్డి గోవింద, బండారు రామారావు, లెక్కల సత్యనారాయణ, చల్లా తాతయ్యలు పాల్గొన్నారు.

# పద్మనాభం మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

## రైతు సేవా కేంద్రం, గ్రామ సచివాలయం ఆకస్మిక తనిఖీ



**పద్మనాభం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ బుధవారం పద్మనాభం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. అనంతవరం, గంధవరం గ్రామాల్లో పర్యటించి అక్కడ జరుగుతున్న రీ-సర్వే, ఈ-పంట ప్రక్రియలను పరిశీలించారు. ముందుగా పైలెట్ ప్రాజెక్టు గ్రామమైన గంధవరంలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియను పరిశీలించి అక్కడ అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. డ్రోన్, రోవర్ ద్వారా రీసర్వే జరిగిన తీరును సునిశితంగా పరిశీలించారు. సర్వే పూర్తి అయిన తర్వాత గ్రామసభ నిర్వహించాలని, పూర్తి వివరాలను రైతుల ముందు ఉంచాలని అధికారులను ఆదేశించారు. రైతుల వినతులను, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ క్రమంలో స్థానిక రైతులతో కలెక్టర్ కాసేపు వివిధ అంశాలపై మాట్లాడారు. రీ-సర్వే, ఈ-పంట, ఇతర సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం అదే గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన ఆయన రీసర్వే తాలూక వివరాలను, నివేదికలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు నివేదికలను పొందుపరచాలని, వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.అనంతవరం గ్రామంలో పర్యటించిన ఆయన అక్కడి పొలాల్లో జరుగుతున్న ఈ-పంట ప్రక్రియను పరిశీలించారు. సూపర్ చెక్ యాప్ ద్వారా లాగిన్ అయ్యి సంబంధిత వివరాలను సరిచూశారు. రబీ సీజన్ కు సంబంధించి వివిధ పంటలను నమోదు చేయటంలో భాగంగా వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలు నిర్వహించిన ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని కలెక్టర్ బుధవారం సూపర్ చెకింగ్ చేశారు. గతంలో వారు పొందుపరిచిన వివరాలు, క్షేత్ర స్థాయిలో వాస్తవాలకు అనుగుణంగా ఉన్నాయా లేవా అనే అంశాలను పరిశీలించారు. పర్యటన ముగించుకొని వస్తున్న క్రమంలో అనంతవరంలోని పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్ స్థానిక ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేశారు. పారిశుద్ధ్య చర్యలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని చెప్పారు.

### గంధవరం గ్రామ సచివాలయం ఆకస్మిక తనిఖీ

మండల పర్యటనలో భాగంగా గంధవరం గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న సేవలపై సిబ్బందిని ఆరా తీసిన ఆయన పలు నివేదికలను పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టీలను చూసిన ఆయన సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. సేవలను మరింత వేగంగా అందించాలన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించాలని ఉపదేశించారు.పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి, పద్మనాభం తహశీల్దార్ ఆనంద్, ఎంపీడీవో విజయ్ కుమార్, సర్వే, వ్యవసాయ, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# “నిషేధిత గంజాయి మొక్కలను సాగుచేస్తు, గంజాయిని తాగుతూ అమ్ముతున్న వ్యక్తుల పై కేసు నమోదు రిమాండు”

**అస్త్రం ప్రతినిధి:**రాజన్నసిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కె .కృష్ణ మాట్లాడుతు.నిందితులు ఒడిష రాష్ట్రానికి చెందిన దేబ్రట్ ధాలి, మాలే మాలిక్ అనువారు సిరిసిల్లాలో గల పెద్దూరు శివారులోని మెడికల్ కాలేజీ పక్కన గల రేకుల షెడ్డు నందు ఉంటూ నిర్మాణం లో ఉన్న మెడికల్ కాలేజీలో సెంట్రింగ్ పని చేసుకుంటూ వుంటూ వారి రేకుల షెడ్డు వద్ద భూమిని తవ్వి గంజాయి విత్తనాలను చల్లి అప్పటి నుండి ప్రతి రోజు నీటిని పెడుతు నిషేదిత గంజాయిని సాగు చేస్తూ గంజాయి తాగుతూ అదే విదంగా వారితోపాటు పని చేసే నిందితులైన ప్రణబ్ సింఘా, సాగర్ సర్కార్, జిబాన్ బిశ్వాస్, రంజీవ్ సింఘా అను. వారు కూడా గంజాయి తగుతున్నారని నమ్మ దగిన సమాచారం మేరకు పెద్దూరు శివారులోని మెడికల్ కాలేజీ పక్కన గల రేకుల షెడ్డు ల వద్దకి వెళ్లి చూడగా నిషేదిత గంజాయి మొక్కలు వున్నాయి. పంచుల సమక్షంలో నిందుతుల ను పట్టుకొని వెంటనే ఏ .ఈ .ఓ మరియు తహసిల్దార్ ని పిలిపించగ ఏ .ఈ .ఓ అట్టి మొక్కలను నిషేదిత గంజాయి మొక్కలుగా నిర్ధారించగా అందులో నుండి 12 గంజాయి మొక్కలను వేర్ల తో సహా పీకి పంచుల సమక్షంలో సీజ్ చేసి మిగతా 40 మొక్కలను తహసిల్దార్ సమక్షంలో ధ్వంసం చేయనైనది. మొత్తం గంజాయి మొక్కల విలువ 5,20,000/-. నిందితులైన 1. ప్రణబ్ సింఘా, 2. సాగర్ సర్కార్, 3. జిబాన్ బిశ్వాస్, 4. రంజీవ్ సింఘా అను వారి వద్ద నుండి 50 గ్రాముల ఎండిన గంజాయి మరియు గంజాయి తగుటకు వాడే పైపులను స్వాదినం చేసుకోనైనది. అని తెలిపినారు.నిందుతుల వివరాలు:ఏ 1. దేబ్రట్ ధాలి, తండ్రి నకుల్ ధాలి, 45సంవత్సరాలు, కులం: పండిత్, వృత్తి :సెంట్రింగ్ వర్క్, %తీ/శీ% లచ్చిపేట , భూబాన్ పల్లి, మల్కన్ గిరి జిల్లా, ఒడిషా స్టేట్. ప్రస్తుతం పెద్దూర్ మెడికల్ కాలేజీ, సిరిసిల్లఏ 2.మాలే మాలిక్ s/o విద్యాధర్, 50 సంవత్సరాలు, కులం: హరిజన్, వృత్తి: లేబర్ R/O బడనౌకోన, బ్రహ్మన్సాహి, కేంద్రాపారా జిల్లా, ఒడిశా రాష్ట్రం ఏ 3.ప్రణబ్ సింఘా s/o సబల్ సింఘా, 23 సంవత్సరాలు, కులం: థాతి, వృత్తి: లేబర్ R/o ధబ్లాట్ ప్రసాద్పూర్, ధబ్లాట్, సౌత్ 24 పరగణాలు, పశ్చిమ బెంగాల్, ఏ 4. సాగర్ సర్కార్ s/o నిరంజన్ సర్కార్, 19 సంవత్సరాలు, కులం: మాజి, వృత్తి: లేబర్ R/o తిడాహా, దిన్హాటా, కూచ్ బెహార్ డిస్ట్రిక్ట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్ స్టేట్, ఏ 5.జిబాన్ బిశ్వాస్ S/O బాలు బిశ్వాస్, 26 సంవత్సరాలు, కులం: మాజి, OCC: లేబర్ R/O ఖరీజా గిటాల్దాహా, దక్షిన్ ఖార్జియా గిటల్దాహా, కూచ్ బెహార్ జిల్లా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రం. ఏ 6. రంజీవ్ సింఘా s/o శంబా సింఘా, 21 సంవత్సరాలు, కులం: కేశవ్ R/o తిడాహా, దిన్హాటా, కూచ్ బెహార్ డిస్ట్రిక్ట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్ స్టేట్,స్వాదినపరుచుకొన్న వాటి వివరాలు: 1.నిషేదిత గంజాయి మొక్కలు 12. 2. 50 గ్రాముల గంజాయి3.మొబైల్ ఫోన్స్ 64. గంజాయి త్రాగే పైపులు 2ఎవరైనా నిషేదిత గంజాయి మరియు ఇతర మదక ద్రవ్యాలను తీసుకొన్న అమ్మిన రవాణా చేసిన వారి పై చట్ట రిత్య కఠిన చర్యలు తిసుకోనబాడునని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కె .కృష్ణ హెచ్చరించారు

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి ని గెలిపించండి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవ రెడ్డి:** అస్త్రం ప్రతినిధి: ఇల్లంతకుంట మండల కేంద్రలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27వ తారీనా జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ని గెలిపించలని ఇల్లంతకుంట మండలంలోని పట్టభద్రులను కోరారు.ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి పసుల వెంకటి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్,మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కొమ్ముల నర్సింగం, నర్సింహా రెడ్డి, రాజేశం, వీరేషం, సురేందర్ రెడ్డి, రజినీకాంత్, అనుబంధ సంఘాల అధ్యక్షులు జమాల్,జెట్టి మల్లేశం,మాజీ ఎంపీటీసీ లు కర్ణాకర్ రెడ్డి, కిషోర్, మామిడి నరేష్ అన్ని గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.



# పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పాత్ర చాలా కీలకం

## మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సిబ్బంది, అధికారులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్:** అస్త్రం ప్రతినిధి:రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు జిల్లా ఆర్మడ్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తొందని జిల్లా ఎస్పీ అభినందించారు. సాయుధ దళాల వార్షిక పునర్ ఉచ్చరణ (మోబిలైజేషన్) ముగింపు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో నందు గల పరేడ్ మైదానంలో సాయుధ ధళ పోలీసుల సమీకరణ కవాతు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రస్తుత కాలంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీస్ అధికారులు, సిబ్బంది వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకోవలని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు ఆర్మడ్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తొందని అదే ఉత్సాహంతో భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్ళను ఎదుర్కోవడానికో సిద్ధంగా ఉండాలని సిబ్బందికి పిలుపునిచ్చారు.ఆర్మ్ డ్ రిజర్వ్/ సాయుధ దళాలు యాన్యువల్ మొబిలైజేషన్ శిక్షణలో బాగంగా సిబ్బందికి,అధికారులకు ఆర్మ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, ఫుట్ డ్రిల్, సెర్మోనల్ డ్రిల్, గార్డ్ మౌంటింగ్,మాబ్ఆపరేషన్,ఫైరింగ్,నాకబంది,పికెట్స్,విఐపిబందోబస్త్ డ్యూటీస్,ప్రిసనర్,క్యాష్ ఎస్కార్ట్స్,లా అండ్ ఆర్డర్ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని మారుతున్న పరిస్థితుల క్రమంలో పోలీసులు తమ వృత్తి నైపుణ్యాలను మర్చిపోకుండా ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ,శారీరక దారుఢ్యం సక్రమంగా ఉండేలా చూసుకోవడానికి మోబిలైజేషన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.అధికారులు, సిబ్బంది నిత్యాజీవితంలో





వ్యాయామం,యోగా భాగం చేసుకుంటూ శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని,నిరంతరం విధులలో ఉండేపోలీసుఅధికారులు, సిబ్బందికివ్యక్తిగత, కుటుంబ పరమైన,శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని ఎస్పీ తెలిపారు.ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, ఆర్.ఎస్.ఐ లు శ్రవణ్ యాదవ్, రమేష్, సాయి కిరణ్, దిలీప్, రాజు, జునైద్, సిబ్బంది ఉన్నారు.

# గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో నిధులు పక్క దారి

గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో నిధులు పక్క దారికి మళ్ళిస్తూ ఇప్పటికీ పనులు సత్తనడక నడవడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అస్త్రం ప్రతినిధి:ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల కాలేజి దగ్గర ఆర్టీసీ రెక్వెస్టు స్టాపు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నా విద్యార్థులు అంబేద్కర్ నగర్ కాలనీవాసులు క్లిష్టం పల్లి గ్రామస్తులు కరీంనగర్ నుంచి పిట్లం వరకు సాంక్షన్ అయిన 4 వే గత ఆరు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం 500 కోట్లు రిలీజ్ చేయగా ఇప్పటిదాకా గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో నిధులు పక్క దారికి మళ్ళిస్తూ ఇప్పటికీ పనులు సత్తనడక నడవడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు దీనితోపాటు గ్రామంలో సిరిసిల్ల జిల్లా కేంద్రం నుంచి కామారెడ్డికి వెళ్లే రహదారిలో రాచర్ల గొల్లపెల్లి 24 గ్రామాల కూడలి ఇందులో రాజన్న గొల్లపల్లి గ్రామం దాదాపు చుట్టుపక్కల 10 కిలోమీటర్ల వరకు దాదాపుగా 10- 12 గ్రామాలు ఉంటాయి రాత్రి వేళలో ఉదయము వేళలో మరియు రాత్రి వేళలో ప్రభుత్వ ఆర్టీసీ బస్సులు ఎస్సీ కాలనీ ఆనుకొని అంబేద్కర్ నగర్ కాలనీ అనుకుని ప్రముఖ రాచర్ల జూనియర్ కాలేజీ ఆనుకొని కిష్టం పల్లి మరియు కోరుట్లపేట గ్రామాలకు వెళ్లే మార్గాలు బండ లింగంపల్లి సింగారం ఇతర గ్రామాలు గొల్లపల్లి రాజన్న జూనియర్ కాలేజీ పక్క ఉన్న డాంబర్ రోడ్డు ద్వారానే వెళ్ళవలసి వస్తుంది సదరు ఈ ప్రాంతము బస్టాండుకు ఒక కిలోమీటర్ దూరం పరిధిలో ఉంటుంది ఇందువల్ల ప్రజలు మరియు విద్యార్థులు విద్యార్థినిలు ఎంతో దూరం నుంచి వ్యాయా ప్రయాసలు పడుతూ నడుచుకుంటూ కాలేజీలకు వెళ్లడం దాని ద్వారా ఆలస్యం కావడం వల్ల వాళ్లకున్న అమూల్యమైన సమయము వృధా అవుతుంది దీనితోపాటు ఇదే దారి వెంట వెళ్లే మిగతా మారుమూల ప్రాంత ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు ఈ అంబేద్కర్ కాలనీ చౌరస్తా అనేది ఎల్లారెడ్డిపేట బస్టాండ్ తర్వాత రెండో ప్రాధాన్యత సంతరించుకొని ఉన్నది కానీ ఇక్కడ ప్రభుత్వ ఆర్టీసీ బస్సులు కావాలని ఆపకుండా.ప్రయాణికులనుఎక్కించుకోకుండా మరియు ప్రయాణికులను దించకుండా ఒక కిలోమీటర్ నడుచుకుంటూ వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుంది వాళ్లని ఎక్కించుకోవడం దించడం ద్వారా ప్రజలు విద్యార్థులు కాలనీవాసులు మారుమూల ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు రాత్రి సమయంలో ప్రజలు విద్యార్థులు ప్రత్యేకంగా స్త్రీలు విద్యార్థులు విద్యార్థినిలు చాలా భయాందోళనకు గురవుతున్నారు ఇందువల్ల అంబేద్కర్ చైతన్య యూత్ ప్రెసిడెంట్ అందే బాబు వైస్ ప్రెసిడెంట్ అందె ప్రవీణ్ పైవారు సిరిసిల్ల మరియు కామారెడ్డి ఆర్టీసీ బస్సు యాజమాన్య సంస్థలకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందుల పాలవుతున్నారు దానితోపాటు ఏ విధంగా అయినా ఇక్కడ ఒక బస్సు షెల్టర్ నిర్మించకపోవడం వల్ల ప్రజలు స్త్రీలు విద్యార్థినిలు చాలా ఇబ్బంది పాలవుతున్నారు పై విషయాన్ని గత పది సంవత్సరాల నుంచి అంబేద్కర్ చైతన్య యూత్ అధ్యక్షుడు మరియు వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ రాచర్ల కాలేజీ విద్యార్థినీలు మరియు మారుమూల ప్రాంత ప్రజల ఇబ్బందులను గమనించి ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఆర్టీసీ సిరిసిల్ల డిపో కామారెడ్డి డిపో మిగతా ఏ డిపో వాళ్లు పట్టించుకోకపోవడం వల్ల అక్కడ బస్సు షెల్టర్ నిర్మించకపోవడం వల్ల అక్కడ బస్సు షెల్టర్ నిర్మించకపోవడం వల్ల ప్రజలు విద్యార్థినులు ఆర్టీసీ బస్సులకు ఎదురుగా నిలబడి చెయ్యి పైకెత్తి ఆపినా కూడా బ్ ఆపకుండా నిర్లక్ష్య ధోరణితో వెళ్లడం గమనించినరాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ చైతన్య యూత్ ప్రెసిడెంట్ అండ్ బాబు మరియు వైస్ ప్రెసిడెంట్ అందే ప్రవీణ్ మరియు సభ్యులు వీ రతోపాటు ఉన్న 25 మంది యూత్ సభ్యులు వారి

















సొంత ఖర్చులతో కూలీ చేసుకొని కూడగట్టుకున్న డబ్బులతో ప్రజల సౌకర్యార్థం కోసం విద్యార్థినుల సౌకర్యార్థం కోసం మారుమూల ప్రాంత ప్రజల సౌకర్యార్థం కోసం ఎక్కడ బస్సు షెల్టర్ నిర్మాణానికి ప్రభుత్వం మరియు తెలంగాణ రవాణా సంస్థ సహకారం అందించకపోవడం వల్ల వీళ్ళు సొంతంగా షెల్టర్ నిర్మించడానికి సంసిద్ధులై కార్యచరణ ప్రణాళికఅంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగ అతి త్వరలోనే ఇక్కడ బస్సు షెల్టర్ మరియు ఇతర వసతులు కల్పించి ప్రజలకు రాజ్యాంగ కాలేజ్ విద్యార్థినులకు మరియు మారుమూల ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యవంతమైన బస్సు షెల్టరు మరియు రిక్వెస్ట్ స్టాపు కోసం పనులు ప్రారంభించినారు ఇందు విషయంగా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు విద్యార్థినులు రాజకీయ నాయకులు ప్రజలు రాజన్న గొల్లపల్లి అంబేద్కర్ చైతన్య యూత్ అధ్యక్షులు బాబుకు మరియు వైస్ ప్రెసిడెంట్ అందరూ అందరు ప్రవీణ్ లకు ప్రజలు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసి ఉన్నారు ఈ సందర్భంగా అంబేద్కర్ చైతన్య యూత్ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు మరియు సభ్యులందరూ మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క ఆశయాలను నెరవేర్చడానికి తమ వంతు ఏ కార్యక్రమం అయినా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు నీతో పాటు గ్రామంలో మరియు చుట్టుపక్కల గ్రామాలలో నిరుపేద దళిత మరియు అనాథలు వృద్ధులకు అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం ప్రజలు గ్రామస్తులు రాజకీయ నాయకులు ఎంతగానో అభినందనలు తెలియజేయడం విశేషం కొసమరుపు ఏమనగా ఒక ప్రభుత్వం చేయని కార్యక్రమం అంబేద్కర్ చైతన్య యూత్ అనే కష్టపడి పని చేసుకునే ఒక యూత్ వారి రోజువారి కష్టార్జితంతో చేస్తున్న ఈ అద్భుతమైన కార్యక్రమానికి గ్రామ ప్రజలందరూ వివిధ పార్టీల నాయకులు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు

# రానున్న స్థానిక సంస్థల

- ఎన్నికలకు సిద్ధం కావాలి.. • చొప్పదండి నియోజకవర్గం..
- అంతటా విజయ ఢంకా మోగిద్దం.. • కాంగ్రెస్ ను ఛీకొడుతున్న జనం
- మళ్ళీ కేసీఆర్ పాలనే కోరుకుంటున్న రాష్ట్ర ప్రజానీకం

అస్త్రం ప్రతినిధి:గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని పార్టీ ఆఫీసులో బోయినిపల్లి మండల బిఆర్ఎస్ నాయకుల కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామాల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు ఇప్పటి నుంచే కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. అవకాశం రాలేదని ఎవ్వరూ బాధపడొద్దని, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ల ఎన్నికలు ఉన్నందున అవకాశాలు కచ్చితంగా వస్తాయన్నారు.ఆరు గ్యారెంటీలు అమలు చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయింది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కూడా బాధపడే రోజు వచ్చేది కాబట్టి మనం ఉద్యమంగా పోరాడాలి.కాంగ్రెస్ దొంగ హామీలను ప్రజల్లో ఎండగట్టేది రైతుభరోసా రామ్ రామ్ చెప్పిన కాంగ్రెస్ అవ్వ తాతలకు 4000 పెన్షన్ తులం బంగారం 2500



మహిళా పెన్సన్ జాబ్ క్యాలెండర్ రుణమాఫీ.ఎడపాయే ప్రజలు బలంగా వినిపించాలి వాళ్ళు చెప్పిన దొంగ హామీలు గురుంచి ప్రతి ఒక్క హామీని కూడా వివరించాలి అలాగే మన కేసిఆర్ ప్రభుత్వంలో చొప్పదండి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు కూడా తమరి గ్రామాల్లో బలంగా వినిపించాలి కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలువాలని అలాగే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులంతా సమన్వయంతో పని చేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు.రానున్న రోజుల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తల అభిప్రాయ సేకరణను బలంగా పరిణగలోకి తీసుకుంటానని హామీ ఇచ్చారు.






## ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

### మాస్టర్ ట్రైనర్లు ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలకు శిక్షణ

అస్త్రం ప్రతినిధి :రాజన్న సిరిసిల్ల, ఆర్ఓలు, ఏఆర్ఓలు ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని మాస్టర్ ట్రైనర్లు సూచించారు. ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల విధుల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం రిటర్నింగ్ ఆఫీసర్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ లకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు మాట్లాడుతూ, ఎన్నికల విధులను ఎంతో జాగరూకతతో నిర్వర్తించాలని, నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని ఈ.సీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.నామినేషన్ల స్వీకరణ, స్క్రూటీని, పార్టీ గుర్తుల కేటాయింపు బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ విధానం, ఓట్ల లెక్కింపు మోడల్ కూడా కండక్ట్ తదితర అంశాలపై పది మంది మాస్టర్ ట్రేడర్లు వివరించారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. ఈ శిక్షణ తరగతుల్లో జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, మాస్టర్ ట్రైనర్లు, ఆర్ఓలు, సహాయ ఆర్ఓలు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్



అస్త్రం ప్రతినిధి:రాజన్న సిరిసిల్ల జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక మొబైలైజేషన్ లో భాగంగా ఈరోజు జిల్లాలోని సార్ధపూర్ బెటాలియన్ లో గల ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం జరిగింది.వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న,అధికారులకు సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.పర్యవేక్షించారు.అనంతరం ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ఈ శిక్షణలో నేర్పించిన మెలకువులను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లోఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ గారు అభినదించారు.ఈ శిక్షణలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు,ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు...

## రైతులు త్వరితగతిన ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలి: వ్యవసాయాధికారి వెంకటేష్



**మర్రిపూడి : అస్త్రంన్యూస్ :** మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో ధర్మవరం, వెంకటకృష్ణాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులను ఉద్దేశించి మండలంలోని రైతులందరూ త్వరితగతిన ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదయ్యి 11 అంకెల నెంబర్ను కలిగి ఉండాలని తెలియజేశారు. ఇది భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రాయితీలు, పథకాలు అందాలంటే తప్పనిసరిగా ఈ 11 అంకెల నెంబర్ను కలిగి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా రబీ కాలంలో పంట నమోదు చేసుకున్న రైతులంతా ఈకేవైసీకి వేలిముద్రలు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కోటేశ్వరరావు, ఆత్మ బిటిఎం భూషణం, గ్రామ వ్యవసాయ సహాయకులు స్టీఫెన్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కేటీఆర్ రాజీనామా చేయాలిహరీష్ రావురైతులకుక్షమాపణలు చెప్పాలి

### దోపిడీ పాలనను ప్రజలు మర్చిపోవడానికే .. బీఆర్ఎస్ నేతల దొంగ మాటలు: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ.

అస్త్రం ప్రతినిధి తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దోపిడీ పాలనను ప్రజలు మర్చిపోవడానికే .. బీఆర్ఎస్ నేతల దొంగ మాటలు: కేటీఆర్ మెప్పు కోసం.. ఈ ప్రాంతంలో మనుగడ కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్రసిరిసిల్లను అన్ని రంగాల్లో అన్యాయం చేసినా కేటీఆర్..కొడంగల్ కు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం హాస్యాస్పదంరాజీనామా రేవంత్ రెడ్డి చేసుడు కాదు..నువ్వు చేయు యెట్లా గెలుస్తావో సూడుఅవివేకంతో అనాలోచితంగా మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులను చూస్తే జాలేస్తుందిప్రజలను దోచుకతిన్నోల్లె ప్రెస్ మిట్లు పెడుతూ వాళ్లకు అండగా ఉంటామని మాట్లాడం సిగ్గుచేటుమండల కేంద్రంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడిన నాయకులు సిరిసిల్లలో ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్.. కొడంగల్ పోయి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం సిగ్గుచేటు నువ్వు ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో నీ పరిపాలన ఎంత ఘనంగా ఉందో అందరికీ తెలుసుమీరు చేసిన దోపిడీ,అన్యాయ పాలనను ప్రజలు మార్చిపోవాలలని కాంగ్రెస్ ప్రభుత్వంపై అబండాలు వేస్తున్నారుమీకు దమ్ము ఉంటే,ఉద్యమ చరిత్ర ఉంటే రాజీనామా చేసి సిరిసిల్లలో మళ్ళీ గెలువు నిన్ను ఆదర్శంగా తీసుకొని..మీ అనుచరులు ఎంత దోపిడీ చేశారో ప్రజలకు తెలుసుమీలాగా గుట్టలకు,పుట్టలకు రైతు బంధు ఇవ్వలేదు..అర్హులకు అండగా రైతు బంధు ఇస్తున్నాం అర్హులైన రైతులకు రైతు బంధు ఇస్తుంటే హరీష్ రావ్ తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడు. జిల్లా బిఆర్ఎస్ అద్యక్షుడు తోట అవయ్య తీట మాటలను మానుకోవాలిదొంగల ముఠాకు న్యాయకత్వం వహిస్తూన్న నువ్వు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలిఎస్సీ వర్గీకరణ తప్పుదోవ పడుతుందని తోట అగయ్య చెప్పడం హాస్యస్పదం ఇదే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వాళ్ళను,బీసీలను బూతులు తిట్టినా చరిత్ర నీది వెంకటాపూర్ గ్రామంలో ఓ చిన్నపాప నీటి సంపులో పడి చనిపోతే..అక్కడ ఏం చేశావో అందరికీ తెలుసు దేశ చరిత్రలోనే బీసీ కులగణన చేపట్టిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రం నుండే మొదలుపేస్తుమ అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిండు..మాట నిలబెట్టుకున్నాడుదీన్ని సైతం బీఆర్ఏస్ నాయకులు తప్పుద్రోవ పట్టించడానికి పూనుకోవడం హేయంపద్మశాలిల పేరు చెప్పుకొని ఉన్నత పదవులు నిర్వహించిన గూడూరి ప్రవీణ్.. ఆ పద్మశాలిలకు ఏం చేశాడో చెప్పాలియెంగిలి చెతితోని కాకిని కొట్టని నువ్వు కూడా మాట్లాడం సిగ్గుచేటుబతుకమ్మ చీరల పెరుమీద పైసలు దొబ్బితిన్నారని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే మొహం చాటేసిన వ్యక్తీవి నువ్వు బతుకమ్మ చీరలపై బకాయిలను పెట్టీ మా ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం..దోచుకున్నోడే దొంగ దొంగ అన్నట్లు ఉంది రైతుల,నేతన్నల,విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండిపది సంవత్సరాలు సర్పంచ్ గా చేశానని మాట్ల మధు అనడం సిగ్గుచేటు.. నీ హయంలో ఎంత దోపిడీ చేసినవో సైతం చెప్పితే బాగుండుమీ కేటీఆర్ లాగా గెలిచి కూడా ప్రజలను పట్టించుకోని నాయకుడు కాదు కేకే మహేందర్ రెడ్డి గెలవకపోయిన ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న నాయకుడు కేకే మహేందర్ రెడ్డి అక్కడ నాయకుడు దోచ్చుకుంటే మీరు ఇక్కడ దోచుకుంటున్నారు. మీ జిల్లెల్ల గ్రామాల్లో నిర్మాణం జరగని స్థలానికి డిమాండ్ నోటీస్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించిన ఘనత నీదిఅగ్రికల్చర్ కాలేజీకి 30 ఎకరాల భూమిని రైతులు కోల్పోతే ..ఒక్క గుంట భూమి కొల్పోని మీ కుటుంబ సభ్యులకు తలా ఏకరం ఎలా వచ్చింది చెప్పాలిమీ గ్రామాల్లో నీ హయంలో జరిగిన .అవివేకం మాటలతో కాంగ్రెస్ పార్టీని,కేకే మహేందర్ రెడ్డిపై అవకులు చేవకులు పేలితే చూస్తూ ఊరుకోంకేటీఆర్ మెప్పుకోసం, ఈ ప్రాంతంలో మనుగడ కోసం పిచ్చిపిచ్చి మాట్లాడితే ఊరుకోంరైతులకు యసంగి పంటకు నీళ్లు ఇవ్వాలని సోయి లేదు కేటీఆర్ కు.రంగనాయక సాగర్ నుండి ఈ ప్రాంతానికి రావాల్సిన నీళ్ళను పక్క కన్నెన్సి హరీష్ రావు అనుచరులు అడ్డుకుంటున్నారు. రైతుల పట్ల చిత్తుద్ధి ఉంటే మీ బావతోని మాట్లాడి రైతులకు నీళ్లు తెచ్చే ప్రయత్నం చేయు జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఇక్కడి రైతులకు అండగా ఉంటున్నారు కేకే మహేందర్ రెడ్డి మరోసారి కాంగ్రెస్ నాయకులపై, కేకే మహేందర్ రెడ్డి పై అనవసర ఆరోపణలు చేస్తే సహించంపాత్రికేయ సమావేశంలో మండల అధ్యక్షులు ప్రవీణ్ తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరల నరసింహ గౌడ్ మాజీ ఎంపీటీసీ లింగాల భూపతి డైరెక్టర్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు మోర లక్ష్మీరాజం, బీసీ సెల్ అధ్యక్షులు మల్లేశం యాదవ్,నాయకులు జూపల్లి రాజేశ్వర్ రావు, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు మునిగల రాజు, గుగ్గిళ్ళ భరత్ అభినయ్, చంద్ర రెడ్డి,బండి పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.




## డిజిటల్ క్రాఫ్ట్ సర్వే నిర్వహించిన వ్యవసాయ అధికారి ప్రణీత

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 12):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోని బోయినిపల్లి, నరసింగాపూర్,రెవెన్యూ గ్రామాలలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో జరుగుతున్నట్టి డిజిటల్ క్రాప్ సర్వే ని మండల వ్యవసాయ అధికారి కె. ప్రణిత , ఏ ఈ ఓ లు శ్రీదేవి, రవళి, రైతులతో కలిసి పరిశీలించటం జరిగింది.మండలం లో ఇట్టి డిజిటల్ క్రాప్ సర్వే కి బోయినిపల్లి, నరసింగాపూర్, విలసాగర్, స్థంబంపల్లి, గ్రామాలు ఎంపిక కావడం జరిగింది, ఇప్పటి వరకు 2575 ఎకరాల లో పంట నమోదు ఫోటోలతో సహా నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పంటలను పరిశీలిస్తూ రైతులకు ఈ క్రింది సూచనలు చేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి లో అగ్గి తెగులు సోకుటకు అనుకూలంగా ఉన్నందున, తెగులు గమనించినట్లయితే నివారణకు ట్రై సైక్లాజోల్ 0.6 గ్రా లేదా ఐసో ప్రోథైయోలిన్ 0.5. %ఎత్రీ% లేదా కాసుగమైసిన్ 2.5 %ఎత్రీ% లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి . తెగులు సోకిన పంటలకు యూరియాని వేయకూడదు.సల్ఫైడ్ దుష్ప్రభావం అనగా వరి పిలకలు ఎండిపోయినట్లయి, వేరు గమనిస్తే నల్లగా మారిపోతే, వరి పంటలో మొక్క వేర్లకు గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసివేసి సన్న నెర్రలు వచ్చేవరకు ఆరబెట్టి మళ్ళీ నీరివ్వాలి.వరిలో జింక్ ధాతు లోపం ఎక్కువగా కనిపిస్తుంది, నివారణకు 2 గ్రా జింక్ సల్ఫేట్ మందును లీటర్ నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.అవసరం మేర యూరియా ని వాడండి, ఒక ఎకరం వరి సాగు చేయడానికి దాదాపు 46 కేజీ ల నత్రజని అవసరం, నత్రజనిని అధికంగా యూరియా రూపంలో అందిస్తాము కాబట్టి 2 బస్తాల యూరియా అవసరం పడుతుంది. పైరుకు నత్రజని అవసరం మొదటి నుండి చివరి వరకు ఉంటుంది కాబట్టి దీనిని 3 లేక 4 దఫాలుగా వాడాలి. నాట్లు వేసేప్పుడు, పిలక దశలో, చిరుపొట్ట దశలో నీరు తీసివేసి బురద పదును మీద చల్లి 24-48 గంటల తర్వాత నీరు పెట్టాలి. విచక్షణ రహితంగా యూరియా వాడితే , చీడ పీడలు సులభంగా చేరతాయి. పైరు ఎక్కువగా పెరిగి పడిపోతుంది.





## గీర్వాణి పాఠశాలలోని విద్యార్థులు వేద గాయత్రి ఋషిపరివార్ సందర్శన...

**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 12:** చొప్పదండి పట్టణంలో గీర్వాణి విద్యాలయంలోని విద్యార్థులు బుధవారం రోజు కాట్నపల్లి గ్రామంలోని వేద గాయత్రి ఋషిపరివార్ ఆశ్రమం ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తినేని శ్రీనివాస్ (ఆచార్య ప్రేమ్ సహన్) ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ యోగ, ధ్యానం, జ్ఞానం వంటి విషయాల గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేద గాయత్రి ఋషి పరివార్ సంస్థ నిర్వాహకులు ఆచార్య లింగమూర్తి, ఆచార్య నాగేంద్ర వారి చేత విద్యార్థులకు అద్భుతమైన, ఆనందమైన, ఆహ్లాదకరమైన హితబోధన చేయడం జరిగింది. ఆశ్రమంలోని ఋషి ప్రభాకర్ గురూజీ విగ్రహాన్ని సందర్శించడం వలన అచ్చమైన గురూజీ రూపమే అన్నట్లుగా అనిపించింది. అక్కడి వాతావరణంలో చెట్లు, పంటలు గోశాలలు, పురాతన కట్టడాలకు ఉపయోగించిన సామాగ్రితో నిర్మించే భవనాలను చూడటం, ఇంకాఎన్నో నూతన విషయాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య, ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, సంజన, అనూష, వనజ, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.